జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :04 సంచిక :140 పేజీలు 8 వెల : 5 ఆదివారం 01 మార్చి 2026

విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను
జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్
UM TV
Contact : 94401 40418, 63038 17489





## బాణాసంచా తయారీ కేంద్రంలో
# విస్ఫోటనం

పేలుడు ఘటనలో 20మంది మృతి...పలువురికి గాయాయాలు

సామర్లకోట సమీపంలోని వేట్ల పాలెం వద్ద ఘటన

పేలుడు ధాటికి దట్టంగా అలముకున్న పొగ

5 కి.మీ వరకు పేలుడు శబ్దాలు వ్యాప్తి

రంగంలోకి దిగిన రెండు ఫైర్ ఇంజన్లు

పేలుడు శబ్దాలు సుమారు 5 కిలోమీటర్ల మేర వినిపించాయని స్థానికులు తెలిపారు. శబ్దం తీవ్రతకు పక్క గ్రామంలో ఉన్న ప్రైవేటు పాఠశాలలో శ్లాబ్‌కు పగుళ్లు వచ్చాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది మంటలు ఆర్పేందుకు 2 ఫైర్ ఇంజిన్ల సాయంతో రంగంలోకి దిగారు. తీవ్రంగా గాయపడిన 8 మందిని అంబులెన్స్‌లో స్థానిక ఆస్పత్రికి తరలించారు. మృతుల్లో ఎక్కువ





## పేలుడు ఘటనపై చంద్రబాబు
# దిగ్భ్రాంతి

సహాయక చర్యలపై అధికారులకు ఆదేశాం

ఘటనపై మంత్రుల దిగ్భ్రాంతి..

సిఎం ఆదేశాలతో ఘటనా స్థలికి అనిత

ఈ ప్రమాదంపై సామాజిక మాధ్యమం ఎక్స్‌లోనూ స్పందించారు సీఎం. బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలుడు ఘటన తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు. ఈ ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనపై ఉన్నతాధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. బాధితులకు అవసరమైన తక్షణ సాయం అందించాలని ఆదేశించామని చెప్పారు. సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నామని.. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.



## 27నుంచి ఒంటిమిట్ట
# వార్షిక బ్రహ్మోత్సవాలు

బుక్‌లెట్‌ను విడుదల చేసిన టిటిడి చైర్మన్

పరాభవనామ పంచాంగం ఆవిష్కరణ

## కూటమి సర్కార్ రాకతో పరిశ్రమల వెల్లువ
## బ్లూజెట్ హెల్త్ కేర్‌కు లోకేశ్ శంకుస్థాపన



అనకాపల్లి: రాంబిల్లి మండలం సీతపాలెం సమీపంలో 'బ్లూ జెట్ హెల్త్ కేర్' ఔషధ తయారీ యూనిట్ ఏర్పాటుకు శంకుస్థాపన జరిగింది. మంత్రి నారా లోకేశ్ ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రానికి పరిశ్రమలు క్యూ కడుతున్నాయన్నారు. ఉత్తరాంధ్రలో మరో భారీ ఔషధ తయారీ పరిశ్రమకు శ్రీకారం జరిగిందని తెలిపారు. ఔషధ, ఆరోగ్య సంరక్షణ రంగంలో బ్లూజెట్ ప్రత్యేక గుర్తింపు కలిగి ఉందన్నారు లోకేశ్. ఈ పరిశ్రమకు ప్రభుత్వం 102.48 ఎకరాల భూమిని కేటాయించిందని చెప్పారు. మూడు దశల్లో అత్యంత వేగంగా ఫార్మా కంపెనీని నిర్మించనున్నారని తెలిపారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పరిశ్రమలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి లోకేశ్ వెల్లడించారు. రూ. 2,300 కోట్ల వ్యయంతో ఔషధ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయనున్నారు. మొత్తం 102.48 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణం జరుగనుంది. మూడు దశల్లో అత్యంత వేగంగా నిర్మాణాన్ని పూర్తి చేయనున్నారు. ఈ యూనిట్ ద్వారా సుమారు 1,750 మందికి బ్లూ జెట్ పరిశ్రమ ఉద్యోగాలను కల్పించనుంది.కేంద్రంలో నరేంద్ర మోదీ.. ఏపీలో చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి



## ఆ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలి

టీచరల్ జీతలు తగ్గించాలని సూచిస్తారా

విద్యారంగ అభ్యున్నతికి ఒక్క సిఫార్స్ ఏదీ

సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ బండి సంజయ్



## కాంగ్రెస్ ప్రభుత్వ దౌర్జన్యం

మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్‌పై కక్షసాధింపు

పోలీస్ కేసులతో కుట్రపూరిత చర్యలు: హరీష్ రావు



## రాష్ట్రంలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్

కింగ్ కోఠి ఆస్పత్రిలో ప్రారంభించిన మంత్రి దామోదర

ఆడపిల్లలను క్యాన్సర్ బారినుంచి రక్షించే ప్రక్రియ

తల్లిదండ్రులు ఇందుకు ముందుకు రావాలన్న మంత్రి దామోదర



## సిఎస్‌గా బాధ్యతలు చేపట్టిన సాయిప్రసాద్

పలువురు ఉద్యోగులు అభినందనలు



## ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసు

నాంపల్లి కోర్టుకు హాజరైన సిఎం రేవంత్



పేలుడు ఘటన తరవాత యజమాని పరార్

వారి కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం

44మందికి 5 లక్షల చొప్పున సాయం అందచేత

సచివాలయంలో బాధిత కుటుంబాలకు నేరుగా చెక్కులు

ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పిన సిఎం రేవంత్

# మదీనా బస్సు ప్రమాద మృతులకు అండ

దేశం బయట జరిగే ప్రమాదాలకు ప్రభుత్వాలు పరిహారం చెల్లించదని.. కానీ బాధితుల కుటుంబాల పరిస్థితి చూసి సహాయం ప్రకటించామని అన్నారు.



## జలమండలికి కేటాయింపులు రద్దు

శారద పీఠం భూములు కొనసాగింపు

అధికారులపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం



## పామాయిల్ రైతులకు శుభవార్త

టన్నుకు 21546-లకు చేరుకున్న గెలల ధర

15024 మంది రైతులకు రూ. 2 కోట్ల మేర అదనపు లబ్ది

పామ్ సాగును లాభసాటిగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం

ఆయిల్ ఫెడ్ ఫాక్టరీలలో ఆధునిక యంత్రాల ఏర్పాటు

మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి

## ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసు



హైదరాబాద్: హైదరాబాద్ లోని నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం హాజరయ్యారు. గతంలో నమోదైన ఎన్నికల కోడ్ ఉల్లంఘన, కోవిడ్ నిబంధనల ఉల్లంఘన కేసుల విచారణ నేపథ్యంలో న్యాయమూర్తి ఎదుట ఆయన కోర్టులో హాజరై విచారణను ఎదుర్కొన్నారు. 2019లో జరిగిన హుజూర్‌నగర్ ఉప ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా, అప్పటి ఎంపీలైన రేవంత్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి తరఫున భారీ ర్యాలీ నిర్వహించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ర్యాలీలో సుమారు 40 కార్లు, డీజే సౌండ్ సిస్టమ్‌లతో ప్రచారం నిర్వహించారని ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. వారు ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని ఆరోపిస్తూ ఎన్నికల అధికారులు తెలిపారు. ఇక 2021లో కరోనా మహమ్మారి సమయంలో తెలంగాణ ప్రభుత్వం విధించిన కోవిడ్ నిబంధనలను పాటించకుండా ఓ పబ్లిక్ మీటింగ్‌లో పాల్గొన్నారని కూడా రేవంత్‌రెడ్డిపై ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనకు సంబంధించి కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. కోవిడ్ సమయంలో ప్రజా సమావేశాలపై పరిమితులు ఉన్నప్పటికీ వాటిని ఉల్లంఘించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ రెండు ఘటనలకు సంబంధించి ఎన్నికల సంఘం అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసులు నమోదు చేశారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘన, కోవిడ్ మార్గదర్శకాలు పాటించకపోవడం వంటి అంశాలపై కేసులు నమోదు చేశారు. ఈ కేసుల విచారణలో భాగంగా నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టు న్యాయమూర్తి ఎదుట సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. కోర్టు విచారణలో తదుపరి విచారణ తేదీని నిర్ణయించే అవకాశం ఉంది. కేసుల విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో రాజకీయంగా కూడా ఈ అంశం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రేవంత్ రెడ్డి కోర్టుకు హాజరుకావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల సమయంలో జరిగిన ప్రచారం, కోవిడ్ సమయంలో జరిగిన సమావేశాలకు సంబంధించి చట్టపరమైన ప్రక్రియ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.


## ఆ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలి



హైదరాబాద్: ఇటీవల సిఎం రేవంత్‌కు సమర్పించిన విద్యా కమిషన్ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎద్దేవా చేశారు. విద్యారంగ అభ్యున్నతి కోసం సిఫారసులేవని ప్రశ్నించారు. టీచర్ల జీతాలను తగ్గించాలని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. ఈ మేరకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యావేత్తలు లేని విద్యా కమిషన్ ఇదని విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. అర్బన్ నక్సలైట్ ఆధ్వర్యంలో వేసిన కమిషన్‌కు విలువేముందని నిలదీశారు. విద్యాశాఖకు మంత్రి లేరనే విషయాన్ని కూడా గుర్తించని కమిషన్ ఎందుకని బండి సంజయ్ ప్రశ్నల వర్షం కురిపించారు. చాక్ పీసులకు పైసల్లేక, స్కావెంజర్లు లేక స్కూళ్లు అల్లాడుతుంటే పరిష్కార మార్గాలు చూపరా..? అని ఫైర్ అయ్యారు. కనీస ఉత్తీర్ణత మార్కులను 35 నుంచి 45కు పెంచడం దుర్మార్గమని అన్నారు. పేద విద్యార్థులు స్కూల్ స్థాయిలోనే ఫెయిలై ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాలతో, విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలను తీసుకోకుండా రూపొందించిన ఏకపక్ష నివేదిక ఇదని ధ్వజమెత్తారు.

ఉపాధ్యాయులను విద్యా కమిషన్ అవమానించిందని బండి సంజయ్ మండిపడ్డారు. స్థానిక పరిస్థితులను పట్టించుకోకుండా విదేశాల్లో తిరిగి నివేదిక ఇస్తే ఒరిగేదేముంది..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఉపాధ్యాయులారా...మీకు అండగా బీజేపీ ఉంటుందని భరోసా కల్పించారు. ఇళ్ల కూల్చివేతలో రేవంత్‌రెడ్డికి గిన్నిస్ రికార్డు ఖాయమని ఎద్దేవా చేశారు. మావోయిస్టుల విషయంలో రేవంత్‌రెడ్డిది ద్వంద్వ వైఖరి అని ఆగ్రహించారు. అర్బన్ నక్సలైట్లను కమిటీల్లో వేస్తారని... లొంగిపోయిన మాజీలను ప్రోత్సహిస్తున్నారని బండి సంజయ్ దుయ్యబట్టారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ దౌర్జన్యాం



హైదరాబాద్:మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తూ వరుసగా అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చేయడాన్ని మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను రాజకీయంగా ఎదుర్కోలేక.. పోలీసులను అడ్డం పెట్టుకుని కాంగ్రెస్ నాయకులు ఇలాంటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు. మున్సిపల్ ఎన్నికల సమయం నుంచి మల్లికార్జున్ గౌడ్‌పై కాంగ్రెస్ నాయకులు కక్షకట్టారని, ఇప్పటికే ఆయనపై నాలుగు తప్పుడు కేసులు పెట్టారని ఆ కేసుల్లో ఆయనకు హైకోర్టు స్టే ఇచ్చినా ఎలాగైనా జైలుకు పంపాలన్న దురుద్దేశంతో వెంటనే మరో కొత్త అక్రమ కేసు పెట్టి పోలీసులు అరెస్ట్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ దౌర్జన్యానికి నిదర్శనమని హరీశ్‌రావు అన్నారు. అధికార పార్టీ నాయకులకు కొమ్ముకాస్తూ చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్న పోలీసుల తీరు మారాలని మల్లికార్జున్ గౌడ్‌ను తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. అక్రమ కేసులతో ఇబ్బంది పడుతున్న ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

# రాష్ట్రంలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్



హైదరాబాద్: హైదరాబాద్ కింగ్ కోఠి హాస్పిటల్‌లో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్‌ను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శనివారం ప్రారంభించారు. వ్యాక్సిన్ వేయించుకున్న బాలికలకు మంత్రి వ్యాక్సినేషన్ సర్టిఫికెట్లను అందజేసారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. నేటి నుంచి 3 నెలల వరకూ వ్యాక్సినేషన్ కార్యక్రమం కొనసాగనున్నది. తొలి నెల రోజుల వరకూ ప్రభుత్వ జనరల్ హాస్పిటళ్లు, ఏరియా హాస్పిటళ్లు, కమ్యునిటీ హెల్త్ సెంటర్లలో అందుబాటులో వ్యాక్సినేషన్ ఉండనున్నది.. తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ అందుబాటులోకి రానున్నది. ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడుతూ ఈ రోజు మనం ఆరోగ్య రంగంలో ఒక చారిత్రాత్మక ఘట్టాన్ని ఆవిష్కరించుకున్నాం అన్నారు. ఆడబిడ్డల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టుకున్నాం అన్నారు. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, కాలుష్యం వంటి అనేక కారణాల వల్ల దేశవ్యాప్తంగా క్యాన్సర్ మహమ్మారి కోరలు చాస్తోంది.దురదృష్టవశాత్తు, మన రాష్ట్రంలో కూడా ఏటా 55,000 నుండి 60,000 క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయి. రాబోయే ఐదేళ్లలో ఈ సంఖ్య మరో 10శాతం పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి మన ప్రభుత్వం ఒక సమగ్ర క్యాన్సర్ పాలసీని రూపొందించింది. కేన్సర్ వైద్య సేవలు కేవలం హైదరాబాద్ కే పరిమితం కాకుండా, ములుగు, ఆదిలాబాద్ వంటి మారుమూల జిల్లాల్లో కూడా ఇప్పుడు కీమోథెరపీ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చాం. ప్రతి జిల్లాలో డే కేర్ క్యాన్సర్ సెంటర్లను ఏర్పాటు చేశాం.

వ్యాధిని ముందే గుర్తించడానికి మొబైల్ స్క్రీనింగ్ యూనిట్స్ అందుబాటులోకి తీసుకొస్తున్నాం. ఆరోగ్య మహిళ క్లినిక్‌ల ద్వారా మహిళలకు విస్తృతంగా పరీక్షలు నిర్వహిస్తున్నాం. త్వరలోనే క్యాన్సర్‌ను నోటి÷బుల్ డిసీజ్‌గా ప్రకటించి, వ్యాధి నియంత్రణకు మరింత పకడ్బందీ చర్యలు తీసుకోబోతున్నాం.కేన్సర్ చికిత్సా రంగంలో ప్రఖ్యాతిగాంచిన డాక్టర్ నోరి దత్తాత్రేయుడు గారిని సలహాదారుగా నియమించు కుని, ఆయన సలహాలు, సూచనలతో కేన్సర్ కట్టడికి అనేక చర్యలు తీసుకుంటున్నాం. దేశంలో మహిళల్లో వచ్చే క్యాన్సర్లలో సర్వైకల్ కేన్సర్ రెండవ స్థానంలో ఉంది.మన రాష్ట్రంలో ఏటా సగటున 3,200 మంది మహిళలు ఈ క్యాన్సర్ బారిన పడుతున్నారు. ప్రపంచంలో ముందస్తుగా నివారించగలిగే ఏకైక క్యాన్సర్ ఇదే. ఈ క్యాన్సర్ 99.7శాతం మంది పేషెంట్లకు హ్యూమన్ పాపిలోమా అనే వైరస్ వల్లే వస్తుంది. ఆ వైరస్‌ను అంతం చేయడానికే... ఈ రోజు కేంద్ర ప్రభుత్వ సహకారంతో, రాష్ట్రవ్యాప్తంగా వ్యాక్సినేషన్ డ్రైవ్ మనం ప్రారంభించుకున్నాం. ఈ డ్రైవ్‌లో భాగంగా, 14 ఏళ్లు నిండి, 15 ఏళ్లలోపు ఉన్న బాలికలందరికీ మనం వ్యాక్సిన్ వేయబోతున్నాం. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3.5 నుండి 4 లక్షల మంది బాలికలకు రాబోయే 3 నెలల్లో వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుంది. బయట ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఈ 'గార్డాసిల్' వ్యాక్సిన్ ఒక్క డోసు వేసుకోవాలంటే 3,000 నుండి 4,000 రూపాయలు అవుతుంది. కానీ, ప్రభుత్వం దీనిని పూర్తిగా ఉచితంగా అందిస్తోంది. త్వరలోనే పీహెచ్‌సీల్లో కూడా అందుబాటులోకి తీసుకొస్తాం. తల్లిదండ్రులందరికీ నా విజ్ఞప్తి. మీ ఇంట్లో 14 ఏళ్ల ఆడబిడ్డ ఉంటే, వెంటనే ముందుకు వచ్చి ఈ టీకా ఇప్పించండి.మన ఆడబిడ్డల భవిష్యత్తును, తద్వారా తెలంగాణ భవిష్యత్తును కాపాడుకుందాం అని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. కార్యక్రమంలో హెల్త్ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్, డాక్టర్ సంగీత సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# మదీనా బస్సు ప్రమాద మృతులకు అండ



స్థానిక ముస్లిం మత పెద్దలకే అప్పజెప్పానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, ముఖ్యమంత్రి సలహాదారు వేంనరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్, హజ్కమిటీఛైర్మన్ ఖుస్రో పాషా, తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ వైస్ ఛైర్మన్ఫహీంఖురేషి, రాష్ట్ర మైనార్టీ ÷నాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.ఈ నెల ముస్లింలకు చాలా పవిత్రమైనదని..అంతా కలిసి మెలిసి ముందుకెళ్దామని పిలుపునిచ్చారు.

హైదరాబాద్: మక్కా యాత్రలో జరిగిన బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు సీఎం రేవంత్‌రెడ్డి పరిహారం పంపిణీ చేశారు. 44 మంది మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం పంపిణీ చేశారు. గాయపడిన వారికి రూ.3 లక్షల చొప్పున సాయం అందజేశారు. గతేడాది నవంబర్ 17న మక్కా యాత్రలో జరిగిన బస్సు ప్రమాదంలో 44 మంది హైదరాబాద్ వాసులు సజీవదహనమైన విషయం తెలిసిందే. మక్కా నుంచి బయలుదేరిన బస్సు ముందు వెళ్తున్న డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. బస్సు ప్రమాదంలో 44 మంది హైదరాబాద్ వాసులు సజీవ దహనమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. మదీనా ప్రమాదం గురించి తెలియగానే సహాయ చర్యలపైన కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడానని ప్రస్తావించారు. మంత్రి అజారుద్దీన్‌ను వెంటనే మదీనా పంపించానుని గుర్తుచేశారు. బాధిత కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. దేశం బయట జరిగే ప్రమాదాలకు ప్రభుత్వాలు పరిహారం చెల్లించదని.. కానీ బాధితుల కుటుంబాల పరిస్థితి చూసి సహాయం ప్రకటించామని అన్నారు. నాంపల్లి అగ్నిప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలను కూడా ఆదుకున్నామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అండగా ఉంటుందనే నమ్మకాన్ని ప్రజకు కలిగించామని చెప్పుకొచ్చారు. అందుకే కుటుంబాలను సెక్రటేరియట్‌కి పిలిచి పరిహారం అందించామని వివరించారు. ఇది ప్రజల ప్రభుత్వమని.. ఆందోళన చెందొద్దని అన్నారు. ప్రజల కష్టం, ఆనందంలో మీతో ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ ప్రభుత్వం మీది.. ఎటువంటి ఆందోళన చెందాల్సిన పని లేదు.. మీకు అండగా ఉంటామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మదీనాలోప్రమాదఘటన తెలుసుకున్న వెంటనే మంత్రి అజహరుద్దీన్ నేతృత్వంలోని ప్రతినిధి బృందాన్ని మదీనాకుపంపామని సీఎం గుర్తు చేశారు. చనిపోయిన వారి కుటుంబ సభ్యులకుతక్షణమే పాస్‌పోర్టులు, వీసాలు ఇప్పించి మదీనాపంపించామన్నారు. అక్కడిభారత్ కాన్సులేట్, సౌదీ ప్రభుత్వంతో చర్చించి మృతిచెందిన వారి అంత్యక్రియలు జన్నతుల్బఖీలోచేయించామన్నారు. ఈ చెక్కులను ఇళ్లకు పంపించవచ్చుని.. కానీ మీ అందరితోకలవాలని... మీకు అండగాఉంటామనే భరోసాకల్పించాలనే ఉద్దేశంతోనే సచివాలయానికి పిలిపించామని సీఎం అన్నారు. ముస్లిం సోదరులతో తనకున్న అనుబంధాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తాను కొడంగల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన 2009సంవత్సరం నుంచి నియోజకవర్గంలోని అయిదు మండలాల నుంచి ఒకొక్కరి చొప్పున ఏటా అయిదుగురిని తన సొంత ఖర్చులతో హజ్ యాత్రకుపంపుతున్నానని సీఎం తెలిపారు. వారిని ఎంపిక చేసే బాధ్యత

## జలమండలికి కేటాయింపులు రద్దు



హైదరాబాద్: కోకాపేటలో శారదా పీఠానికి కేటాయించిన భూమిని పీఠానికే కొనసాగించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. పీఠం భూములు జల మండలికి కేటాయించిన నేపథ్యంలో అక్కడ సాగుతున్న నిర్మాణ పనుల విషయాలను పీఠం ప్రతినిధులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ అంశంపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతో శనివారం సాయంత్రం సమావేశమయ్యారు. కోకాపేట భూముల్లో పీఠం ఆధ్వర్యంలో వివిధ నిర్మాణాల తాజా స్థితిని ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. పీఠం భూములను జలమండలికి కేటాయించే సమయంలో నిర్మాణాల స్థితిని తెలియజేయకపోవడంపై ముఖ్యమంత్రి మండిపడ్డారు. జల మండలికి కేటాయింపులు రద్దు చేసి పీఠానికే ఆ భూములు కొనసాగించాలని ఆదేశించారు. మంత్రి శ్రీధర్‌బాబును కలిసి నిర్మాణాలు, ఇతర పరిస్థితులను వివరించాలని ముఖ్యమంత్రి, పీఠం ప్రతినిధులకు సూచించారు.

# మరోమారు యుద్ధమేఘాలు

టెలిఅవీవ్: మరోమారు యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. ఇరాన్‌పై ఇజ్రాయిల్ క్షిపణ దాడులకు దిగింది. అణు ఒప్పందంపై అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్ క్షిపణి దాడులకు పాల్పడింది. టెహ్రాన్ అంతటా పేలుళ్లు వినిపించాయి. దీంతో ఆ ప్రాంతంలో భారీగా పొగ వ్యాపించింది. అమెరికా సాయంతోనే ఇజ్రాయెల్ ఈ దాడులు చేసినట్లు తెలుస్తోంది. ఈ దాడిని తామే చేశామని టెల్అవీవ్ ప్రకటించింది. శత్రు దేశం నుంచి పొంచివున్న ముప్పును తప్పించేందుకు ఈ దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి కట్జ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ నివాసం, నిఘా ప్రధాన కార్యాలయం సహా మొత్తం 30 ప్రాంతాలు లక్ష్యంగా ఈ దాడులు జరిగాయి. ఈ క్రమంలో టెల్అవీవ్ సైన్యం తమ దేశ ప్రజలను అప్రమత్తం చేసింది. వైమానిక దాడులు జరిగే అవకాశం ఉన్నందున దేశంలో ఎమర్జెన్సీ ప్రకటించింది. టెల్అవీవ్‌తో సహా పలు ప్రాంతాల్లో సైరన్లు మోగాయి. స్కూళ్లు, కార్యాలయాలను మూసివేయాలని ఆదేశించింది. ఈ దాడుల్లో అమెరికా హస్తం కూడా ఉన్నట్లు అధికార వర్గాలను ఉటంకిస్తూ మీడియాలో కథనాలు వస్తున్నాయి. తాజా దాడుల నేపథ్యంలో పౌర విమానాలకు ఇద్రజాయెల్ తన గగనతలాన్ని మూసివేసింది. స్కూళ్లకు సెలవులు ప్రకటించింది

. అటు ఇరాన్, ఇరాక్‌లు కూడా గగనతలాన్ని మూసివేస్తున్నట్లు ప్రకటించాయి. ఇరాన్‌లో మొబైల్ ఫోన్ సేవలు నిలిచిపోయాయి. ఇజ్రాయెల్‌పై ఇరాన్ కూడా ప్రతీకార దాడులు చేపట్టింది. ఇరాన్ వైపు నుంచి క్షిపణులు దూసుకెళ్లాయి. ఈ మేరకు ఆ దేశ మిలిటరీ వెల్లడించింది. ఇజ్రాయెల్-అమెరికా కలిపి కొన్నిగంటల క్రితం ఇరాన్‌పై దాడులు చేసిన సంగతి తెలిసిందే.

ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ, ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ నివాసం, నిఘా ప్రధాన కార్యాలయం సహా మొత్తం 30 ప్రాంతాలు లక్ష్యంగా ఈ దాడులు జరిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఇరాన్‌వైపు నుంచి స్పందన వచ్చింది.

## పామాయిల్ రైతులకు శుభవార్త

హైదరాబాద్:తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నదని, రాష్ట్రంలో పంట మార్పిడి ఆవశ్యకత మరియు వంట నూనెలను డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని ఆయిల్ పామ్ సాగును రాష్ట్రంలో పెద్ద ఎత్తున్న చేపట్టడానికి ప్రభుత్వం నిర్ణయించిందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలియజేసారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటికి టన్నుకి ఆయిల్ పామ్ గెలల ధర రూ12534 /- ఉండగా ఈ నెల ఆయిల్ పామ్ గెలల ధర రూ21546/- పెరగడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. పెరుగుతున్న ధరలను దృష్టిలో ఉంచుకొని రైతులు ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలని మంత్రివర్యులు పేర్కొన్నారు. ఆయిల్ పామ్ రైతులకు అధిక ధరలను అందించి ఆయిల్ పామ్ సాగును లాభ సాటిగా చేయటమే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి పేర్కొన్నారు. ఆయిల్ ఫెడ్ వారి ప్రోసెసింగ్ మిల్లులలో నూనె రికవరీ శాతం మరియు ముడి పామాయిల్ అమ్మకం ధరల ఆధారంగా ప్రతి నెల ఆయిల్ పామ్ గెలల ధర నిర్ణయించడం జరుగుతుంది. అయితే తెలంగాణ ఆయిల్ ఫెడ్ ద్వారా నడపబడుతున్న అప్పరావ్ పేట మరియు అశ్వరావుపేటలోని ఆయిల్ పామ్ కర్మాగారాలలో నూతన టెక్నాలజీతో కొత్త యంత్రాలు ఏర్పాటు చేయడం మరియు ఉన్న యంత్రాలను అధునికరించడం వల్ల ఆయిల్ పామ్ గెలల నుండి వచ్చే నూనె రికవరీ శాతం టన్నుకు 20.01 శాతముకు పెరగడం వల్ల టన్నుకు ఆయిల్ పామ్ గెలల ధర పెరుగుదలతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని మంత్రివర్యులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నిర్ణయించబడిన ఆయిల్ పామ్ గెలల ధరను ఆంధ్రప్రదేశ్ లో కూడా ఇవ్వాల్సిరావడంతో అక్కడ పామ్ ఆయిల్ రైతులకు కూడా ప్రయోజనం చేకూరుతున్నదని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో 1992-93 నుంచి ఇప్పటి వరకు 2.90 లక్షల ఎకరాలను ఆయిల్ పామ్ సాగులోకి తీసుకురావడం జరిగిందని, ఈ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి 1,07,400 ఎకరాలలో 33500 మంది రైతులు ఆయిల్ పామ్ సాగు చేపట్టరని 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఆయిల్ పామ్ సాగు కోసం 456 కోట్లు కేటాయించినట్లు మంత్రి పేర్కొన్నారు. వచ్చే సంవత్సరంలో మరో రెండు లక్షల ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేపట్టేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని పేర్కొన్నారు. ప్రస్తుతం 68,600 ఎకరాల నుండి ఆయిల్ పామ్ గెలల ఉత్పత్తి జరుగుతున్నదని అన్నారు. రైతులను ఆయిల్ పామ్ సాగు వైపు ప్రోత్సహించెందుకు ఏకరాకు రూ 50918/- రాయితిని నాలుగు సంవత్సరాల కాలానికి ఇవ్వడం జరుగుతున్నదని, దీర్ఘకాలిక లాభాల నుండి ఆయిల్ పామ్ సాగు కోసం రైతులు పెద్ద ఎత్తున ఆయిల్ పామ్ సాగు చేయడానికి ముందుకు రావాలని మంత్రి కోరారు.

## భూదాన్ భూములు వ్యవహారంలో సంయమనం పాటించండి

హైదరాబాద్: ఖమ్మం జిల్లాలో భూదాన్ భూముల వ్యవహారంలో జరుగుతున్న ప్రచారం పట్ల ఆవేశానికి లోనుకాకుండా కార్యకర్తలు సంయమనంతో వ్యవహరించాలని కోరుతున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఈ విషయంలో దుష్ప్రచారం చేస్తున్న కొందరు రాజకీయ ప్రేరేపిత వ్యక్తులు, సోషల్ మీడియా వ్యక్తుల పై కేసులు పెట్టాల్సిన అవసరం లేదు. పేదల పట్ల మన నిబద్ధత, మానవీయ కోణం రేపటి నాడు స్పష్టమయ్యాక వాళ్లు కూడా ప్రభుత్వ చర్యను సమర్థించాల్సిన పరిస్థితి వస్తుంది. భూదాన్ భూముల్లో అర్హులైన ప్రతి పేదవాడికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో గూడు ఇచ్చే బాధ్యత నాది. పేదల సంఘం ముసుగులో విలువైన ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు అన్యాక్రాంతం చేసి, పేదలను అడ్డు పెట్టుకుని సొమ్ము చేసుకుంటుంటే బాధ్యత గల ప్రభుత్వంగా చూస్తూ ఊరుకోదు. అక్రమార్కుల పై చర్యల విషయంలో ఎంత కఠినంగా ఉంటామో, పేదల విషయంలో అంతే మానవీయంగా ఉంటాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజా ప్రభుత్వంలో ఏ పేదవాడికి అన్యాయం జరగదు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కట్టింది, గృహ ప్రవేశాలు చేయించే బాధ్యత నేను తీసుకుంటాను. అక్రమార్కుల చేతిలో మోసపోయి, హక్కు లేని భూమిలో, కబ్జాదారుల్లాగా బతకాల్సిన ఖర్మ పేదలకు లేదు. గత ఆరేడేళ్లుగా భూదాన్ భూముల్లో కనీస సదుపాయాలు లేని దుర్భర పరిస్థితుల్లో పేదలు బతుకుతున్నారు. కరెంట్, డ్రైనేజీ, తాగేందుకు కనీసం మంచినీటి వసతి, సరైన రోడ్లు కూడా లేని దుస్థితి అక్కడ ఉంది. కొందరు కబ్జాదారుల చర్యలతో అన్యాక్రాంతమైనందువల్ల అక్కడ కనీస సదుపాయాలు కూడా కల్పించలేని పరిస్థితి ప్రభుత్వానికి ఉంది. ఈ ప్రభుత్వంలో పేదలు ఇంత దుర్భర బతుకులు బతకాల్సిన అవసరం లేదు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కట్టించి, సకల సౌకర్యాలతో, మీ ఇంటిపై మీకు సంపూర్ణ హక్కులతో, ఆత్మగౌరవంతో బతికేలా మీ తరపున నేను ఉన్నానని భరోసా ఇస్తున్నాను. దోపిడీదారులు, భూకబ్జాదారుల మాటలకు లోనై ఆందోళన చెందవద్దు అని పేదలకు పిలుపునిస్తున్నాను.పేదల వెరిఫికేషన్ వేగంగా సాగుతోంది. నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో నేను పేదలకు చేసిన సేవ జిల్లా ప్రజానీకానికి తెలుసు. కమ్యూనిస్ట్ పార్టీలకు నా నిబద్ధత తెలుసు. పేదల సంఘం పేరుతో సాగుతున్న భూదందా పై కమ్యూనిస్ట్ పార్టీలు కూడా ఖండించారు. వాస్తవాలు కప్పి పుచ్చి అక్రమార్కులకు వంత పాడిన వారి గుర్చి ప్రజలకు తెలుసు. కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు సోషల్ మీడియా వార్తలపై పట్టించుకోవాల్సిన అవసరం లేదు. పేదల సంఘం చేతిలో మోస పోయిన పేదలకు మానవీయ కోణంలో ప్రభుత్వం అండగా ఉంటుంది. భూదాన్ భూములు అక్రమాల పై ప్రభుత్వం విచారణ సాగుతుంది. పేదల ముసుగులో ఓ సంఘం చేసిన దోపిడి పై వచ్చిన పిర్యాదులు ఆధారంగా విచారణ సాగుతుంది. విచారణ పూర్తయ్యే వరకు కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు సంయమనం పాటించాలి. యూట్యూబ్ జర్నలిస్ట్ లపై పోలీస్ పిర్యాదులు వద్దు. విచారణ పూర్తయ్యాక నిజాలు వెలుగులోకి వస్తాయని, వాస్తవాలు తెలిసి ఆ జర్నలిస్ట్ లు పశ్చాత్తాప పడతారు. దుష్ప్రచారం చేసే ప్రతిపక్ష నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారు. నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ధ్యేయంగా, పేదల సంక్షేమమే ప్రాధాన్యంగా పని చేశాను. ఇకపై అంతే నిబద్ధతతో ప్రజలకు సేవ చేస్తాను.కలెక్టరేట్ పక్కనే ప్రభుత్వ స్థలంలో అమాయక పేదలకు నకిలీ పట్టాలు ఇచ్చి.. వారితో గుడిసెలు వేయించి పేదల సంఘం పేరుతో లక్షలు రూపాయలు వసూళ్లు చేసి చుట్టు పక్కల ప్రైవేట్ స్థలాల వారిపై దౌర్జన్యం చేస్తుంటే ప్రభుత్వం చట్ట ప్రకారం చర్యలు తీసుకుంది. దీనిని రాజకీయ దుమారంగా మార్చి పబ్బం గడుపుకోవాలని కొందరు చూస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టే ప్రభుత్వానికి వెలుగుమట్ల బాధితులకు ఇళ్లు కట్టించి ఇవ్వడం భారమా అని అన్నారు. వెలుగుమట్ల భూదాన్ భూములు ఆక్రమణలో పేదల సంఘం చేసిన మోసాలు బయటకు రాకుండా ప్రతిపక్ష పార్టీల సహకారంతో సోషల్ మీడియాలో ప్రభుత్వం పై బురద జల్లే ప్రయత్నం చేశారు. వాస్తవాలు కమ్యూనిస్ట్ పార్టీలకు తెలుసు కాబట్టే పేదల సంఘం దురాగతాలు వారు కూడా ఖండించారు. భూదాన్ భూములకు నకిలీ పట్టాలు ఇచ్చి పేదలతో గుడిసెలు వేయించి తీరా వారి అక్రమం బయటపడితే.. పేదల వద్ద లక్షలు రూపాయలు వసూళ్లు చేసిన ముఠాపై ప్రభుత్వం ఉదారంగా ఉండాలా ?చట్ట ప్రకారం చర్యలు తీసుకోకపోతే ఇదే అలుసుగా ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతం అవ్వవా? అని ప్రజలే ఆలోచన చేయాలి. భూదాన్ భూములు వ్యవహారంలో అర్హులైన పేదలను గుర్తించాల్సిందిగా ఇప్పటికే జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశాను. పేదల గుర్తింపు వెరిఫికేషన్ ప్రక్రియ వేగంగా సాగుతుంది. ఇళ్ళు లేని పేదల గుర్తింపు పూర్తవగానే వారికి ఇళ్లు నిర్మాణం చేసేందుకు పది ఎకరాల ప్రభుత్వ స్థలం సిద్ధం చేయాలని కలెక్టర్ కు సూచించాను.

# నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలి..

**రాయచోటి, ఫిబ్రవరి 28: (ఉదయం ప్రతినిధి)**



మాదకద్ర వ్యాధి వినియోగంపై డ్రోన్లతో నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని, మాదకద్రవ్యాల వినియోగంపై జీరో టోలరెన్స్ తో కలిపి కఠిన చర్యలు చేపట్టాలని జిల్లాలో కూల్ లిప్ అనే నికోటిన్ పదార్థాన్ని వినియోగించకుండా చర్యలు చేపట్టాలని ఎన్జీవోల సమన్వయంతో డిఎడిక్షన్ కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారుశనివారం అన్నమయ్య జిల్లాలోని మదనపల్లి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా ఎస్పీ ధీరజ్ తో కలిసి పోలీస్, రెవెన్యూ, విద్య, వైద్య, ఎక్సైజ్, తదితర అధికారులతో జిల్లాస్థాయి నార్కోటిక్స్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాదకద్రగాలపై జిల్లాలో చేపడుతున్న వివిధ అవగాహన కార్యక్రమాలను, డ్రోన్లను వినియోగించుకొని చేపట్టిన కార్యక్రమాలు తదితర అంశాలను జిల్లా కలెక్టర్ కు వివరించారు. అన్నమయ్య జిల్లాలోని పాఠశాలలు కళాశాలలలో మాదకద్రకాలపై సుమారు 600కు పైగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని 3ఎ రన్ లాంటి కార్యక్రమాలు నిర్వహించామని వీటిని గ్రామాల స్థాయిలో కూడా నిర్వహిస్తున్నామన్నారు. 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదులు చేయవచ్చన్న అంశంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. మదనపల్లిలో వ్యసన విముక్తి కేంద్రం ఏర్పాటు చేయడం అవసరం ఉందని జిల్లా కలెక్టర్కు వివరించగా దీనిపై వెంటనే చర్యలు చేపట్టాలని మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి అధికారులను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. డ్రోన్లను వినియోగించుకొని మాదకద్రవ్యాలను వాడే వారిపై పటిష్ట నిఘా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. శిక్షణ పొందిన కుక్కలను వినియోగించుకొని బస్సు స్టేషన్స్ వంటి ప్రాంతాలలో గంజాయిని వాడే వారిని మరియు రవాణా చేసే వారిని పట్టుకునేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ కార్యక్రమం ద్వారా పాఠశాలలు మరియు కళాశాలల వద్ద మాదకద్రవ్యాల వినియోగాన్ని రూపుమాపేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. ఇటీవల ఒక పాఠశాల వద్ద కూల్ లిప్ అనే నికోటిన్ పదార్థాన్ని అమ్ముతుండగా పోలీసులు గుర్తించారని తమిళనాడు ప్రభుత్వం ఇటీవలే కూల్ లిప్ ను నిషేధించిందని జిల్లా ఎస్పీ కలెక్టర్కు వివరించగా అన్ని పాఠశాలలు మరియు విద్యాసంస్థలలో కూల్ లిప్ నికోటిన్ పదార్థాన్ని నిషేధించే విధంగా చర్యలు చేపట్టాలని విద్యాశాఖ అధికారులను మరియు సిబ్బందిని ఆదేశించారు. ఈగల్ వ్యవస్థ వజ్రప్రహార అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఈ కార్యక్రమం ద్వారా మాదకద్రవ్యాల నిర్మూలన పై వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ఇటీవలే ముఖ్యమంత్రివర్యులతో సమావేశంలో మాదకద్రగాల నిర్మూలన గురించి చర్చించడం జరిగిందని మాదకద్రవ్యాల పై జీరో టోలరెన్స్ ఉండాలని ముఖ్యమంత్రివర్యులు సూచించినట్లుగా పేర్కొన్నారు. పూర్తిస్థాయిలో డి అడిక్షన్ కేంద్రం ఏర్పాటు అయ్యేంతవరకు జిల్లాలోని ఎన్జీవో లతో మాట్లాడి డి-అడిక్షన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మానసిక ఆరోగ్య కార్యక్రమాన్ని అమలు చేయాలని, మాదకద్రవ్యాలకు బానిసలైన వారిని కౌన్సిలింగ్ అనంతరం తమ ఇంటికి పంపిన తర్వాత వారిపై దృష్టి పెట్టి మళ్లీ బానిసలు కాకుండా ఉండేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దీనికి అనుగుణంగా పోలీస్ రెవెన్యూ వైద్య ఆరోగ్యశాఖ తదితర శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లాలో మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని ఎస్ హెచ్ ఓ లు ఈగల్ క్లబ్ సభ్యులతో సమన్వయం చేసుకొని మాదకద్రవ్యాల వినియోగాన్ని నిర్మూలించాలన్నారు. అనంతరం డ్రగ్స్ వద్దు బ్రో అనే కార్యక్రమం పై గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. శనివారం సదుం మండలం గొంగివారిపల్లి గ్రామంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివ్యాంగుల పెన్షన్ ను లబ్ధిదారుడైన ఎస్.రమేష్ ఆయన ఇంటి వద్దకు వెళ్లి కలెక్టర్ చేతుల మీదుగా పెన్షన్ అందజేశారు. సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో బయోమెట్రిక్ ద్వారా లబ్ధిదారుల ఇంటి వద్దనే వేలిముద్ర తీసుకుని నగదును లబ్ధిదారులకు ఇచ్చే కార్యక్రమాన్ని స్వయంగా పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇంటి వద్దనే పెన్షన్ అందుతుందా, ఏ రోజు పింఛను అందుతోంది, ఎన్ని గంటల సమయంలో అందుతుంది, ఇంటి వద్దకే వచ్చి ఇస్తున్నారా వంటి ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. గ్రామంలో తాగునీటి సమస్య ఏమైనా ఉందా, ఎన్ని రోజులకు ఒకసారి వస్తున్నది తదితర విషయాలని అడిగి తెలుసుకున్నారు. తాగునీటి పైప్ లైన్లు డ్రైనేజ్ కాలవలో కలవకుండా లీకేజ్ లేకుండా సురక్షిత మంచినీటిని ప్రజలకు అందించే విధంగా చూడాలని ఎక్కడ నిర్లక్ష్యానికి తావు లేకుండా పనిచేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు, సోమల మార్కెటింగ్ కమిటీ చైర్మన్ శ్రీనివాసులు, పంచాయతీ సెక్రెటరీ ప్రకాష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ విధానపరమైన అంశాలన్నింటికీ జనగణన గణాంకాలు బలమైన పునాది వంటివని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. మదనపల్లి పట్టణం పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లా మరియు ఛార్జ్ స్థాయి అధికారులకు జనగణన దశ-×, గృహ జాబితా మరియు గృహ గణనపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. దేశ అభివృద్ధి ప్రణాళికలకు జనగణన గణాంకాలు బలమైన పునాది వంటివని ఖచ్చితమైన, సమగ్రమైన మరియు పారదర్శక సమాచార సేకరణ ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు స్పష్టమైన దిశానిర్దేశం లభిస్తుందని తెలిపారు. జనగణన ప్రక్రియలో ప్రతి అధికారి అత్యంత బాధ్యతతో వ్యవహరించాలని, ఇంటింటి సమాచారాన్ని ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నమోదు చేయాలని ఆదేశించారు. సేకరించిన గణాంకాల ఆధారంగానే విద్య, వైద్యం, ఉపాధి, గృహనిర్మాణం మరియు మౌలిక వసతుల ప్రణాళికలు రూపుదిద్దుకుంటాయని, ఆర్థిక సంఘాల నివేదికలు రాష్ట్రాలకు ఇచ్చే నిధులు వాటి అంశాలు కూడా జనగణ గణాంకాలపై ఆధారపడి ఉంటాయని పేర్కొన్నారు. జన గణన గణాంకాల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్), ఎమ్మెల్యే మరియు లోక్‌సభ స్థానాల నిర్ణయం జరుగుతుందని, సంక్షేమ పథకాల రూపకల్పన, వ్యవసాయ భూముల విస్తీర్ణం, పారిశ్రామిక ఆస్తుల పన్నుల పరిమితులు, నీటి వనరుల లభ్యత, పారిశుద్ధ్య సమస్యలు వంటి అంశాలపై ప్రభుత్వ విధానాల రూపకల్పనలో జన గణన కీలక పాత్ర పోషిస్తుందన్నారు. కాబట్టి ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అప్రమత్తంగా పని చేయాలని సూచించారు. భారతదేశంలో 1872 నుండి సంవత్సరాలుగా ప్రతి 10 ఏళ్లకు ఒకసారి జనగణన నిర్వహించడం జరుగుతుందని, 2021లో నిర్వహించాల్సిన సెన్సస్ కోవిడ్-19 మహమ్మారి కారణంగా వాయిదా పడగా, ప్రస్తుతం మళ్లీ సెన్సస్‌కు సంబంధించిన అన్ని కార్యాచరణలు ప్రారంభించబడ్డాయన్నారు. భారత ప్రభుత్వ హోమ్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో, డైరెక్టరేట్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్ మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా అమలు చేయబడుతోందన్నారు. ప్రారంభ దశలో ఒక నెలపాటు హౌస్ లిస్టింగ్ ఆపరేషన్ చేపట్టడం జరుగుతుందని, ఈ ప్రక్రియలో ప్రతి 700 నుండి 800 జనాభాకు ఒక హౌస్ లిస్టింగ్ బ్లాక్‌గా విభజించి వివరాలు సేకరించడం జరుగుతుందని, ప్రతి హాబిటేషన్‌ను ఒక యూనిట్‌గా పరిగణించి సమగ్రంగా గృహాల లెక్కలు నమోదు చేయాలని పేర్కొన్నారు. ఈసారి జనగణనలో ప్రత్యేకంగా "సెల్ఫ్ ఇన్యూమరేషన్" విధానాన్ని ప్రవేశపెట్టడం ఒక ముఖ్యమైన అంశమని, ప్రజలు స్వయంగా మొబైల్ యాప్ లేదా ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకునే అవకాశం కల్పించబడిందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ మధుసూదన్ రావు, రాయచోటి మరియు పీలేరు ఆర్డీవో శ్రీనివాస్, ఏడి సర్వేయర్ భరత్ కుమార్, డిపిఓ రాధమ్మ, జి ఎస్ డబ్ల్యూ ఎస్ శాఖ అధికారి లక్ష్మీపతి, అన్ని మండలాల తహశీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు. శనివారం సదుం, సోమల మండలాలలో ప్రధానమంత్రి గ్రామీణ రహదారి పథకం పనులను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రామీణ ప్రాంతాల ఆర్థిక అభివృద్ధికి గ్రామాలను పట్టణాలతో అనుసంధానం చేయడానికి ప్రధానమంత్రి గ్రామీణ రహదారి పథకం కింద చేపడుతున్న పనులలో భాగంగా పుంగనూరు నియోజకవర్గంలోని సదుం మండలంలోని ౧17- పి పి సి రోడ్డు నుండి పి పి సి రోడ్డు వరకు పొట్టెంవాయిపల్లె తిమ్మనాయని పల్లె ద్వారా పొడవు 0.00 కి. మీ నుండి 9.97కి. మీ వరకు జి ఎస్ బి మరియు డబ్ల్యూ ఎం ఎం పూర్తయిన పనులను మరియు సోమల మండలంలో కలికిరి రోడ్డు నుండి నిమ్మనపల్లె మండల సరిహద్దు కందూరు వరకు 8.00 కి. మీ నుండి 15.38 కి. మీ వరకు పూర్తయిన పనులను స్వయంగా పరిశీలించారు. ప్రధానమంత్రి గ్రామీణ రహదారి పథకం కార్యక్రమంలో పూర్తి చేయాల్సిన పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తిచేయాలని ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలిగేలా నిర్మాణంలో ఎటువంటి లోపాలు ఉండకూడదని, ప్రతి దశలో సాంకేతిక ప్రమాణాలు పాటించాల్సిన బాధ్యత అధికారులదేనని తెలిపారు. సదుం మండలం, చింతపర్తి వారి గ్రామపంచాయతీ పరిధిలోని దిగువ గొల్లపల్లి సమీపంలోని రైతు గంగిరెడ్డి సాగు చేస్తున్న చామంతి పూల తోటను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పంట సాగు విధానం, దిగుబడి, పండించిన పూలను స్థానిక మార్కెట్లతో పాటు సమీప పట్టణాలకు విక్రయిస్తున్నట్లు రైతు కలెక్టర్కు వివరించారు. పూలకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో రైతులు ఆధునిక సాగు పద్ధతులు అవలంబించాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయంలో వైవిధ్యీకరణ ద్వారా రైతుల ఆదాయం పెంపు ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంటూ, ఉద్యాన పంటల సాగుపై మరింత దృష్టి రైతులు సారించాలని అవసరమైన సాంకేతిక సలహాలు, ఉద్యానవన శాఖ ద్వారా సహాయం అందిస్తామని రైతుకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో ప్రాజెక్టు అమలు విభాగం ఏఈఈ ప్రవళిక, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సైన్స్ విజ్ఞాన దినోత్సవం

**హోళగుంద ఉదయం న్యూస్**



మండల కేంద్రంలోని నేతాజీ ఇంగ్లీష్ మీడియం అప్పర్ ప్రైమరీ స్కూల్ శనివారం జాతీయ విజ్ఞాన దినోత్సవ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు డాక్టర్ సివి రామన్ పరిశోధనలకు అనుగుణంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటారు నేతాజీ పాఠశాలకు చెందిన విద్యార్థులు తమ యొక్క ప్రతిభను ప్రదర్శించి వివిధ రకాలుగా వినూత రీతిలో విజ్ఞానాన్ని ప్రాజెక్టు రూపంలో చేయడం జరిగింది విద్యార్థులు మన దేశ సైంటిస్టులను ఆదర్శంగా తీసుకొని వారి యొక్క ప్రతిభను బయటపెట్టారు అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని ఎంఈఓ 2 కబీర్ సాబ్ ప్రారంభించారు.. సిఆర్పిలు తుకారం రేణుక జాతీయ విజ్ఞాన ప్రదర్శనను సందర్శించడం జరిగింది అదేవిధంగా మండల కేంద్రంలోని వివిధ ప్రైవేట్ పాఠశాల కొరెస్పాండెంట్ గోపీనాథ్ మల్లికార్జున కోటేష్ నాగప్ప ఈ యొక్క ప్రదర్శనను తిలకించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల యొక్క సృజనాత్మకతను నైపుణ్యాన్ని జోడించి విద్యార్థులను శాస్త్రీయంగా ఆలోచనలకు గురి చేసే విధంగా ప్రదర్శనలు ఉన్నాయని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు మరియు నేతాజీ పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

# ఆనిమల్ హాస్టల్ కొరకు స్థల పరిశీలన

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని గల రాంపల్లి గ్రామం నందు ఆనిమల్ హాస్టల్ కొరకు అధికారులు మరియు ప్రజాప్రతినిధులు స్థలాన్ని శనివారం రోజున పరిశీలించారు. రాంపల్లి గ్రామానికి చెందిన పలువురు రైతులు, గ్రామ ప్రజలు రాంపల్లి గ్రామం నందు ఆనిమల్ హాస్టల్ మంజూరు చేయాలని పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాం బాబును కోరడంతో, రైతుల అభిప్రాయం మేరకు పత్తికొండ శాసనసభ్యులు రాంపల్లి గ్రామం నందు ఆనిమల్ హాస్టల్ ఏర్పాటు కొరకు స్థలాన్ని పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పత్తికొండ శాసనసభ్యులు ఆదేశాల మేరకు తుగ్గలి మండల పశువైద్యాధికారి బాలకృష్ణ గ్రామంలో పర్యటించి ఆనిమల్ హాస్టల్ ఏర్పాటు కొరకు స్థలాన్ని పరిశీలించారు.

ఆనిమల్ హాస్టల్ మంజూరు పై రాంపల్లి గ్రామ ప్రజలు రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు, టెక్నికల్ అసిస్టెంట్ జయరాముడు, ఫీల్డ్ అసిస్టెంట్ హేమాద్రి నాయుడు, చంద్రశేఖర్ రెడ్డి, శంకరయ్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గేదకు వినతి పత్రాన్ని అందజేసిన విద్యార్థి సంఘం నాయకులు

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



కౌతాళం మండల కేంద్రంలో ఉన్న జడ్పీ హైస్కూల్ అవినీతికి పాల్పడి పేద విద్యార్థుల బియ్యాన్ని బ్లాక్ మార్కెట్లో అమ్ముకున్న హెచ్ఎం పై డీఈవో చర్యలు తీసుకోవడం లేదని ఈరోజు వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గేదకు వినతి పత్రాన్ని అందజేసి నిరసన తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా ఆర్ ఏ వి ఎఫ్ కృష్ణ, కాజా, ఆర్ పి ఎస్ ఎఫ్ ఆఫ్రిది, ఆర్ యు ఎస్ ఫ్, రఘు మాట్లాడుతూ కర్నూలు జిల్లా కౌతాళం మండల కేంద్ర ఉన్నటువంటి జడ్పీ హైస్కూల్లో హెచ్ఎం అవినీతికి పాల్పడడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం కింద ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తూ ఉంటే అక్కడ పని చేసేటటువంటి హెచ్ఎం మాత్రం ప్రభుత్వం నుండి వచ్చినటువంటి బియ్యాన్ని బ్లాక్ మార్కెట్లో అమ్ముకోవడం ఎంతవరకు న్యాయమని విద్యార్థుల కడుపు కొట్టి తక్కువగా వండుతూ విద్యార్థులకు అరగడుపు పెట్టి తాను సొమ్ము చేసుకోవడం దారుణమని తనని అడిగే వారే ఎవరూ లేరు అనేటటువంటి కోణంలో తన కిష్టానుసారంగా బియ్యాన్ని తరలించడం జరుగుతుందని ఆయనకు ప్రభుత్వం లక్షలకు లక్షలు జీతాలు వస్తున్న కూడా పిల్లల నోటి కాడ కూడు లాక్కొని తినడం భావ్యమేనా అని వారు ఆవేదన వ్యక్తం చేశారు దీనిపైన వీటి పైన కౌతాళం మండలం ఎంఈఓ 2 గారు విచారణ చేయగా ఆమె కూడా హెచ్ఎం గారికి వత్తాసు పలికి తప్పుడు రిపోర్టు ఇచ్చి అటు విద్యాశాఖ అధికారులను ఇటు ప్రభుత్వాన్ని మోసం చేయడం జరిగిందని వీరిద్దరి పైన పి జి ఆర్ ఎస్ లో కర్నూల్ డిఇఓ గారికి ఫిర్యాదు చేసినా కూడా దున్నపోతు మీద వాన కురిసినట్టు ఆయన వ్యవహరించడం తగదని ఇంతవరకు వారిపైన ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వారిచ్చే సొమ్ములకు ఏమైనా లొంగిపోయారని వారు ఆరోపించారు

# ఒకరోజు ముందే పెన్షన్ దారులకు పండగ తెచ్చిన కూటమి ప్రభుత్వం..

**డీసీసీబీ ఛైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



పెన్షన్ లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందాన్ని చూసేందుకు కూటమి ప్రభుత్వం ఒకటవ తేదీ ఆదివారం రావడంతో ఒకరోజు ముందుగానే పెన్షన్ నగదును లబ్ధిదారులకు అందించి పండగ వాతావరణాన్ని తీసుకొని వచ్చిందని డీసీసీబీ ఛైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు. శనివారం బద్వేలు మున్సిపాలిటీలోని పలు వార్డులలో అర్హులైన వారికి వారికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఒకరోజు ముందే పెన్షన్ పంపిణీ చేసిన దాఖలాలు లేవని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎక్కువ శాతం ఒకరోజు ముందుగానే నగదును పంపిణీ చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు. గత ప్రభుత్వంలో మూడు వేల రూపాయలు ఇస్తున్నటువంటి పెన్షన్ను ఒక 1000 పెంచి 4000 చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. అదేవిధంగా పల్లెల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణాలు చేపట్టి పండగ వాతావరణాన్ని తీసుకొని వచ్చారని అన్నారు. అభివృద్ధి కోసం ప్రతినిత్యం ముఖ్యమంత్రి పాటుపడుతూ ప్రజాసేవే పరమావధిగా అడుగులు ముందుకు వేస్తున్నారని తెలిపారు. ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ

**నరసరావుపేట, ఉదయం న్యూస్, ఫిబ్రవరి 28 :**



అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం, గిరిజన సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రంలో పదవ తరగతి చదువుతున్న గిరిజన బాల బాలికల కోసం ముఖ్యంగా సైన్స్ కు సంబంధించిన ఎన్.ఎస్,పి.యస్ స్టడీ మెటీరియల్ ను రాష్ట్రంలో ఉన్న నైపుణ్యత కలిగిన ఉపాధ్యాయుల చేత తయారు చేయించడం జరిగింది. రాష్ట్రంలో ఉన్న 90 గిరిజన గురుకులాల్లో సైన్స్ సబ్జెక్టుకు సంబంధించి ఒకే ఉపాధ్యాయులు ఉన్నారు. విద్యార్థులకు సైన్స్ బోధించడం కోసం ఎన్ ఎస్, పి ఎస్, ఉపాధ్యాయులు అవసరం ఉంది. రాష్ట్రంలో ఉన్న ఆయా పాఠశాలల్లో ఇద్దరూ చొప్పున ఉపాధ్యాయులు ఉన్నారు. గిరిజన గురుకులాల్లో ఒకే ఉపాధ్యాయులు ఉండటం వలన బోధించడం చాలా కష్టతరం అవుతుంది. ప్రభుత్వం తక్షణమే గురుకులాల్లో ఉపాధ్యాయులు నియమించాలని నాయకులు కోరారు. విద్యార్థులకు సైన్స్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం కోసం గత 5రోజుల క్రింద రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఎం. ఎం. నాయక్ చేతుల మీదగా రాష్ట్ర సచివాలయంలో ఆవిష్కరణ చేయడం జరిగింది. దానిలో భాగంగా పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సంజన సింహ చేతుల మీదుగా శనివారం ఆవిష్కరింపజేసి జిల్లాలో ఉన్నటువంటి గిరిజన గురుకులాల్లో, వసతి గృహాల్లో చదువుతూన్న విద్యార్థులకు ఈ స్టడీ మెటీరియల్ అందజేస్తున్నామని గిరిజన సంఘాల నాయకులు పేర్కొన్నారు.

# రెడ్ బుక్‌లో జగన్ పేరు ఉందో,లేదో త్వరలో తెలుస్తుంది: నారా లోకేశ్

**అమరావతి, ఉదయం న్యూస్**



గత ప్రభుత్వంలో తప్పులు చేసిన అధికారులు నాయకులను వదిలిపెట్టేది లేదన్న లోకేశ్.

చిన్నారుల సోషల్ మీడియా వాడకంపై 90 రోజుల్లో బలమైన ఫ్రేమ్‌వర్క్.

75 ఏళ్ల వయసులోనూ చంద్రబాబు 25 ఏళ్ల యువకుడిలా పనిచేస్తారని ప్రశంస.

ముంబయిలో ఏబీపీ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో జరిగిన ఐడియాస్ ఆఫ్ ఇండియా 2026 సదస్సులో ఏపీ ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ పలు కీలక అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా, గత ప్రభుత్వ హయాంలో అక్రమాలకు పాల్పడిన వారి పేర్లతో తాను నిర్వహిస్తున్న 'రెడ్ బుక్'లో మాజీ ముఖ్యమంత్రి జగన్ పేరు ఉందో లేదో త్వరలోనే తెలుస్తుందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనలో తమ పార్టీ కార్యకర్తలను, నాయకులను, సాధారణ ప్రజలను అక్రమ కేసులతో తీవ్రంగా వేధించారని లోకేశ్ ఆరోపించారు.

చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులు, వారిని ప్రోత్సహించిన రాజకీయ నాయకులు, చిత్రహింసలకు గురిచేసిన వారి పేర్లను రెడ్ బుక్‌లో నమోదు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. చట్టం నుంచి ఎవరూ తప్పించు కోలేరని, తప్పు చేసిన ప్రతి ఒక్కరూ శిక్ష అనుభవించాల్సిందేనని హెచ్చరించారు. అయితే, ఈ జాబితాలో జగన్ పేరు ఉందా లేదా అనే విషయంపై ఉత్కంఠ రేపుతూ, ఆ విషయం త్వరలోనే తేలుతుందని వ్యాఖ్యానించారు. 75 ఏళ్ల యువకుడు చంద్రబాబు:ఈ సందర్భంగా తన తండ్రి, ముఖ్యమంత్రి చంద్రబాబు పనితీరు గురించి లోకేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు ఒక 'టఫ్ టాస్క్‌మాస్టర్' అని, 10 కిలోలు ఎత్తగలిగితే 14 కిలోల లక్ష్యం నిర్దేశిస్తారని, అది సాధిస్తే 18 కిలోల బరువు మోయమంటారని, దీనికి అంతం ఉండదని అన్నారు. ఆయన ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయడమే తమ పని అని తెలిపారు. 75 ఏళ్ల వయసులోనూ చంద్రబాబు 25 ఏళ్ల యువకుడిలా పనిచేస్తారని, ఆయన టేబుల్ వద్దకు తీసుకొచ్చే శక్తి అమోఘమని ప్రశంసించారు. క్వాంటమ్ కంప్యూటింగ్ గురించి ఒక మీటింగ్‌లో చంద్రబాబు అడిగినప్పుడు, స్టాన్‌ఫోర్డ్ ఎంబీఏ చదివినా నాకు దానిపై అవగాహన లేదు. నేను టేబుల్ కింద ఫోన్‌లో చాట్‌జీపీటీలో వెతుక్కోవాల్సి వచ్చింది. ఆయన ఆలోచనలను అందుకోవడం చాలా కష్టం అని లోకేశ్ సరదాగా వ్యాఖ్యానించారు. లడ్డూ కల్తీపై క్షమాపణ.. కఠిన చర్యలు

తిరుమల లడ్డూ ప్రసాదం అంశాన్ని లోకేశ్ తీవ్రంగా పరిగణించారు. 2019-24 మధ్య లడ్డూ తయారీలో పెద్ద ఎత్తున కల్తీ జరిగిందని, రసాయనాలు వాడారని అంగీకరించారు. జగన్ హయాంలో జరిగిన ఈ అపచారానికి, రాష్ట్ర మంత్రిగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందూ సమాజానికి క్షమాపణ చెబుతున్నట్లు ప్రకటించారు. లడ్డూ ప్రసాదంతో భక్తులకు ఉన్న భావోద్వేగ బంధాన్ని గుర్తుచేశారు. ఈ కల్తీకి బాధ్యులైన వారిని, సిట్ నివేదిక ప్రకారం మాజీ టీటీడీ ఛైర్మన్‌తో సహా ఎవరినీ వదిలిపెట్టబోమని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి నేరాలు చేయడానికి ఎవరైనా వెయ్యి సార్లు ఆలోచించేలా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తిరుమలలో ప్రపంచ స్థాయి టెస్టింగ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

సోషల్ మీడియా, జాతీయ అంశాలపై

చిన్నారులపై సోషల్ మీడియా ప్రభావం గురించి మాట్లాడుతూ. 11 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియాను పూర్తిగా దూరంగా ఉంచాలని, 16 ఏళ్లలోపు వారికి వయసుకు తగిన కంటెంట్ మాత్రమే అందుబాటులో ఉండాలని నారా లోకేశ్ అభిప్రాయపడ్డారు. దీనిపై 90 రోజుల్లో బలమైన ఫ్రేమ్‌వర్క్‌ను తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఇక జాతీయ అంశాలపై స్పందిస్తూ, ఢిల్లీలో జరిగిన ఏఐ సదస్సులో కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిన తీరు దేశ ప్రతిష్టను దెబ్బతీసేలా ఉందని విమర్శించారు. తాము ఎప్పుడూ రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులను స్వాగతించామే తప్ప, గత ప్రభుత్వాల మాదిరిగా అడ్డుకోలేదని స్పష్టం చేశారు. యూఎస్ ట్రేడ్ డీల్ గందరగోళ సమయంలో సంక్షోభాన్ని అవకాశంగా మార్చుకుని ఆక్వా రైతులకు అండగా నిలిచామని కొత్త మార్కెట్లను అన్వేషించామని తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో దంపతుల దుర్మరణంమూడు నెలల క్రితమే ప్రేమ వివాహం





**బద్వేలు ఉదయం ప్రతినిధి**

బద్వేల్ పట్టణానికి సుమారు ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉన్న బి.మఠం మండలం దొడ్ల డైరీ వద్ద రోడ్డు ప్రమాదం. స్కూటర్ పైకి దూసుకొచ్చిన లారీ.. ఈ ప్రమాదంలో దంపతులు కావ్య ప్రసాదులు అక్కడికక్కడే మృతి చెందారు వీరు బద్వేలు పట్టణం కుమ్మరి కొట్టాలకు చెందినవారు శుక్రవారం రాత్రి ఈ ప్రమాదం జరిగింది స్కూటర్ లో ప్రయాణిస్తున్న ఇద్దరు అక్కడికక్కడే మృతి...నుజ్జునుజ్జయిన మృతదేహాలు...స్కూటర్ లారీ కింద భాగంలో ఇరుక్కోవడంతో లారీలో చెలరేగిన మంటలు... మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం బద్వేలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు





# ఒకరోజు ముందే పెన్షన్ దారులకు పండగ తెచ్చిన కూటమి ప్రభుత్వం..

**డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



పెన్షన్ లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందాన్ని చూసేందుకు కూటమి ప్రభుత్వం ఒకటవ తేదీ ఆదివారం రావడంతో ఒకరోజు ముందుగానే పెన్షన్ నగదును లబ్ధిదారులకు అందించి పండగ వాతావరణాన్ని తీసుకొని వచ్చిందని డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు. శనివారం బద్వేలు మున్సిపాలిటీలోని పలు వార్డులలో అర్హులైన వారికి వారికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఒకరోజు ముందే పెన్షన్ పంపిణీ చేసిన దాఖలాలు లేవని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎక్కువ శాతం ఒకరోజు ముందుగానే నగదును పంపిణీ చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు. గత ప్రభుత్వంలో మూడు వేల రూపాయలు ఇస్తున్నటువంటి పెన్షన్ను ఒక 1000 పెంచి 4000 చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. అదేవిధంగా పల్లెల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణాలు చేపట్టి పండగ వాతావరణాన్ని తీసుకొని వచ్చారని అన్నారు. అభివృద్ధి కోసం ప్రతినిత్యం ముఖ్యమంత్రి పాటుపడుతూ ప్రజాసేవే పరమావధిగా అడుగులు ముందుకు వేస్తున్నారని తెలిపారు. ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజల వద్దకే పాలన

**ఇంటింటికి చేరుకొని ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ముదుమాల గ్రామంలో లబ్ధిదారులకు పంపిణీ చేసిన కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి**

**ఉదయం న్యూస్ సి.బెళగల్ ఫిబ్రవరి 28**



ప్రజల వద్దకే పాలన అని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. సి.బెళగల్ మండలంలోని ముదుమాల గ్రామంలో శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారుల ఇళ్లకు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి స్వయంగా వెళ్లి, పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకాన్ని మరింత మానవీయంగా ప్రజలకు చేరువగా తీసుకెళ్లే దిశగా ప్రభుత్వం నిరంతరం చర్యలు చేపడుతోందన్నారు. మార్చి 1వ తేదీ ఆదివారం కావడంతో లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యగా ఒక రోజు ముందుగానే ఫిబ్రవరి 28వ తేదీనే పెన్షన్‌ను లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేయడం జరుగుతోందని తెలిపారు. ఇది కూటమి ప్రభుత్వ ప్రజాకేంద్రిత పాలనకు స్పష్టమైన నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. పేద వృద్ధులు,వితంతువులు, వికలాంగులు, నిరాశ్రయుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడి ఇంటి తలుపు తట్టేలా అధికారులు క్షేత్రస్థాయిలో అంకితభావంతో పనిచేస్తున్నారని వెల్లడించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు కూటమి ప్రభుత్వం పట్ల, ముఖ్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రజారంజక, బాధ్యతాయుత పాలనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ముదుమాల గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.

విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో ముందుకు రావాలని, విజ్ఞానం మన జీవితాన్ని అభివృద్ధి చేసే శక్తిగా నిలుస్తుందని ఆయన తెలిపారు. శాస్త్రవేత్తల ఆవిష్కరణలు దేశ ప్రగతికి ఎంతో దోహదపడుతున్నాయని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టులను ఎమ్మెల్యే పరిశీలించి వారిని అభినందించారు. చదువుతో పాటు సైన్స్ పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, టిడిపి మండల కన్వీనర్ చంద్రశేఖర్, సింగిల్ విండోఅధ్యక్షులు చిన్న తిమ్మప్ప, ఎంపీటీసీ ఈరన్న గౌడ్, జగదీశ్వర్ రెడ్డి, పౌలు, పేమర భీమన్న, ఆయా శాఖల అధికారులు సచివాలయ సిబ్బంది ఆయా గ్రామాల సర్పంచులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఎస్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన జి.సాయి ప్రసాద్..

**అమరావతి,:-ఆంధ్రప్రదేశ్**



రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా జి.సాయి ప్రసాద్ శనివారం ఏపి సచివాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఇప్పటి వరకు సిఎస్ గా పని చేసిన కె.విజయానంద్ శనివారం పదవీ విరమణ చేస్తుండడంతో ఆయన నుండి సాయి ప్రసాద్ సిఎస్ గా బాధ్యతలు స్వీకరించారు.ముందుగా తిరుమల తిరుపతి దేవస్థానం మరియు విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానాల వేద పండితుల ఆశీర్వచనాల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమం అనంతరం ఉ.11.33 గం.లకు సిఎస్ గా పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఈసందర్భంగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు ఎస్.ఎస్.రావత్, యం.టి.కృష్ణ బాబు,ఎక్స్ అఫిషియో స్పషల్ సిఎస్ బి.రాజశేఖర్ తదితర ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు,ముఖ్య కార్యదర్శులు శ్యామల రావు,ముఖేశ్ కుమార్ మీనా,కాంతిలాల్ దండే తదితర ముఖ్య కార్యదర్శులు, ఎస్.సత్యనారాయణ,ఎంఎం నాయక్,ప్రతిభాదేవి తదితర కార్యదర్శులు,వివిధ శాఖాధిపతులు,రాష్ట్ర సచివాలయం సహా వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిథులు సిఎస్ కు పుష్పగుచ్చాలు అందించి శుభా కాంక్షలు తెలిపారు.అలాగే రాష్ట్ర 20 సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్ లంకా దినకర్ సహా వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు శుభాకాంక్షలు తెలిపారు.ఇంకా వివిధ శాఖల అధికారులు,ఉద్యోగులు సిఎస్ సాయి ప్రసాద్ కు శుభా కాంక్షలు తెలిపారు.1991 ఐఏఎస్ బ్యాచ్ ఏపి క్యాడర్ కు చెందిన సాయి ప్రసాద్ ఎంటెక్ పట్టభద్రులు కాగా 1991 సెప్టెంబరు 15న ఐఏఎస్ కు ఎంపికై 1992 జూన్ నుండి 1993 మే వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వరంగల్ అసిస్టెంట్ కలక్టర్ గా పని చేశారు.అనంతరం 1993 సెప్టెంబరు నుండి 1995 ఏప్రిల్ వరకు పాడేరు అసిస్టెంట్ కలక్టర్ గా,1995 ఆగస్టు నుండి 1997 మార్చి వరకు గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ గా పని చేశారు.అనంతరం 1997 మే నుండి 1998 ఆగస్టు వరకు కడప జాయింట్ కలక్టర్ గా,2000 జూలై నుండి 2003 జూన్ వరకూ కర్నూల్ కలక్టర్ గా, 2003 జూన్ నుండి 2003 అక్టోబరు వరకు చిత్తూరు జిల్లా కలక్టర్ గాప పనిచేశారు.2003 అక్టోబరు నుండి 2004 ఆగస్టు వరకు ఏపి ట్రాన్సుకో జెఎండిగా,2004 ఆగస్టు నుండి 2006 మే వరకు ఇపిడిపిసిఎల్ సిఎండిగా,2006 మే నుండి 2010 ఫిబ్రవరి వరకు ఏపి సిపిడిసిఎల్ సిఎండిగా పని చేశారు.2010 ఫిబ్రవరి నుండి 2011 అక్టోబరు వరకు ఏపి హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ గా పని చేశారు.అనంతరం 2011 అక్టోబరు నుండి 2014 జూన్ వరకు కేంద్ర ప్రభుత్వ ఇంధన శాఖ సంయుక్త కార్యదర్శిగా పనిచేశారు.తదుపరి 2014 జూన్ నుండి 2016 ఫిబ్రవరి వరకు సియం కార్యదర్శిగా,2016 ఫిబ్రవరి నుండి 2019 మే వరకు సియం ముఖ్య కార్యదర్శిగా

పని చేశారు. తదుపరి 2020 జనవరి నుండి 2022 ఫిబ్రవరి వరకు ఏపి సోలార్ పవర్ కార్పొరేషన్ ప్రవేట్ లిమిటెడ్ కు సిఎండి గాను మరియు ఇంధన శాఖ ఎక్స్ అఫిషియో ప్రిన్సిపల్ సెక్రటరీగాను పని చేశారు. అనంతరం 2022 ఫిబ్రవరి నుండి 2024 జూన్ వరకు సిసిఎల్ఏగా పనిచేశారు. తదుపరి 2024 జూన్ నుండి 2025 జనవరి జలవరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా, సిఎం ఎక్స్ అఫిషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ ప్రస్తుతం సిఎస్ గా పదవీ బాధ్యతలు స్వీకరించారు.

## ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు పంపిణీ చేసాం ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు



**నరసరావుపేట, ఉదయం న్యూస్, ఫిబ్రవరి 28 :**

నరసరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డా??చదలవాడ అరవింద బాబు పట్టణంలో ఉదయం 6 గంటల నుంచే ఇంటింటికి వెళ్లి సామాజిక భద్రతా పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు తదితరులకు స్వయంగా వారి గృహాల వద్దకు చేరుకుని పెన్షన్ అందజేసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా??చదలవాడ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇంటి వద్దే సేవలు అందించడం ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పెన్షన్ అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయాల పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు,పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోటపాడు లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ...

**కొలిమిగుండ్ల ఫిబ్రవరి 28 (ఉదయం న్యూస్):**



కొలిమిగుండ్ల మండలంలోని కోటపాడు గ్రామంలో శనివారం నాడు రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు ఒకరోజు ముందుగానే టిడిపి సీనియర్ నాయకుడు కోటపాడు ఎం.వి శివరామిరెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు ఎం శివారెడ్డి, కలిసి లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేశారు. గ్రామంలోని వితంతు మహిళ మర్రిబోయిన లింగమ్మకు స్పౌజ్ పెన్షన్ ను పంపిణీ చేసినట్లు టిడిపి నాయకుడు శివరామిరెడ్డి తెలిపారు. ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేయడంతో వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం వెంకటరామయ్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతీ పూజ వీడ్కోలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణ

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఆళ్లగడ్డ టౌన్ లోని శ్రీ కీర్తన హైస్కూల్ లో కరస్పాండెంట్ రాజా మరియు ప్రిన్సిపాల్ శ్రీమతి సుకన్య ఆధ్వర్యంలో మార్చి లో జరగబోయే పదవ తరగతి పరీక్షల సందర్భంగా సరస్వతీ పూజ వీడ్కోలు సాంస్కృతిక కార్యక్రమాల సందర్భాన్ని పురస్కరించుకొని ముఖ్య అతిథులుగా డాక్టర్ కేశవరెడ్డి డాక్టర్ సుదర్శన్ రెడ్డి డాక్టర్ కృష్ణ మరియు స్కూల్స్ కరస్పాండెంట్స్ సి శ్రీనాథ్ రెడ్డి, ఎన్ శివకుమార్, జి సుబ్రమణ్యం మరియు అపస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా పాల్గొన్నారు విద్యార్థులు పూజ అనంతరం సాంస్కృతి కార్యక్రమాలు సందర్భంగా మహాభారతంలోని ద్రౌపది వస్త్రాహరణం పాటల రూపంలో విద్యార్థుల నృత్య పాటల అభినయం విశేషంగా ఆకట్టుకోవడం జరిగింది. అపుస్మా అధ్యక్షుడు అమీర్ భాష అభినందిస్తూ విద్యార్థులకు చదువులు క్రీడలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల అభినయం వారి సృజనాత్మక వికాసానికి స్ఫూర్తిదాయమన్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల కలల సాకారం చేస్తూ జన్మభూమికి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలుపుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమించే ఉపాధ్యాయులే సమాజంలో కీలకమన్నారు. ఈ సందర్భంగా కీర్తన స్కూల్ డైరెక్టర్ ప్రిన్సిపాల్ మేడం శ్రీమతి సుకన్య మాట్లాడుతూ విద్యార్థుల బంగారం భవిష్యత్తు కోసం నిరంతరం పాటుపడుతూ విద్యార్థులకు క్రమశిక్షణ దేశభక్తి విలువలతో కూడిన విద్యను అందించడమే కీర్తన స్కూల్ యాజమాన్యం లక్ష్యం అన్నారు విద్యార్థులకు సంస్కారవంతమైన విద్యను అందించినప్పుడు మంచి సమాజం ఏర్పడుతుంది అన్నారు.

## రథోత్సవ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి.

**ఉదయం న్యూస్ సి . బెలగల్ ఫిబ్రవరి 28.**



చిన్న సోమేశ్వర స్వామి రథోత్సవ వేడుకలను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సి .బెలగల్ ఎస్సై వేణుగోపాల్ రాజు అన్నారు.

మండల పరిధిలోని పోలకల్ గ్రామంలో జరగబోయే చెన్న సోమేశ్వర స్వామి తిరుణాల ఉత్సవాలలో భాగంగాఎస్.ఐ. వేణు గోపాల్ రాజు తమసిబ్బందితో పాటు గ్రామ పెద్దలతో కలిసి శనివారం చెన్నసోమేశ్వర స్వామి ఆలయం, పోలకల్ గ్రామం లో సోమవారం జరగనున్న రథోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలతో మాట్లాడుతూ ఈ రథోత్సవ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామంలో ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు అలాగే గ్రామంలో ఎవరైనా అల్లర్లకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని ఏమైనా సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని హెచ్చరించారు.

## ఆపదలో అండగా.. స్నేహానికి నిలువెత్తు సాక్ష్యంగా రుద్రవరం పూర్వ విద్యార్థులు!

**ఉదయం న్యూస్ రుద్రవరం**




రుద్రవరం కన్యకా పరమేశ్వరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2002-2007 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆపదలో ఉన్న తమ తోటి స్నేహితురాలికి ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. మాచినేనిపల్లెకు చెందిన తమ సహాధ్యాయి లక్ష్మి కుమారుడు ప్రమాదవశాత్తు కాలు విరిగి ఆపరేషన్ కోసం ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్న మిత్ర బృందం, వెంటనే స్పందించి తమ వంతుగా రూ. 20,500 నగదును అందజేశారు. రోజువారీ కూలీగా పనిచేసే లక్ష్మి భర్తకు అంత పెద్ద మొత్తంలో వైద్య ఖర్చులు భరించడం కష్టతరమైన తరుణంలో, ఈ పూర్వ విద్యార్థుల సమూహం అండగా నిలిచింది. ముఖ్యంగా గతంలో కేవలం అబ్బాయిలే ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనగా, ఈసారి ఇటీవల జరిగిన ఆత్మీయ సమ్మేళనం స్ఫూర్తితో అమ్మాయిలు కూడా పెద్ద ఎత్తున ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందించడం విశేషం.

## మార్చి 01 వ తేదీ నుంచి నిర్వహించనున్న బిఆర్ అంబేద్కర్ గురుకుల ప్రవేశ పరీక్ష

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**




ఆళ్లగడ్డ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల విశ్వవిద్యాలయం (రెగ్యులర్ )నందు 2026-2027 విద్యాసంవత్సరానికి 5వ తరగతి, ప్రథమ ఇంటర్ ఐఐటీ / నీట్ పరీక్షలు మార్చి 01 వ తేదీ నుంచి నిర్వహిస్తున్నట్లు ఆళ్లగడ్డ గురుకుల పాఠశాల రెగ్యులర్ ప్రధానోపాధ్యాయురాలు ఎస్.ఫిరదోస్ అంజుమ్ తెలిపారు.

5 వ తరగతి పరీక్ష మార్చి 01 ఆదివారం ఉదయం 9:30 నుంచి 11:00 గంటల వరకు, ఇంటర్ పరీక్ష మధ్యాహ్నం 12 నుంచి 1:30 వరకు, ఐఐటీ /నీట్ పరీక్ష మధ్యాహ్నం 3:00 నుంచి 4:30 వరకు జరుగుతాయన్నారు. ఆయా పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు హాల్ టికెట్లను ఆన్లైన్లో డౌన్లోడ్ చేసుకోవాలని అన్నారు. 6,7,8,9,10 వ తరగతులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు

మార్చి 08 వ తేది ప్రవేశ పరీక్ష ఉంటుందని పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఒక గంట ముందు పరీక్షా కేంద్రం వద్దకు రావలెనని పరీక్ష మొదలైన 15 నిమిషాల తర్వాత వచ్చిన విద్యార్థులను లోపలికి అనుమతించమని ప్రధానోపాధ్యాయురాలు తెలియజేయడం జరిగింది.

## ఒకరోజు ముందే ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ చేసిన మండల కన్వీనర్ ఖాసిం వలి

**నందవరం (ఉదయం న్యూస్)**



రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పింఛన్ దారుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, ఒకటో తేదీ కంటే ఒక రోజు ముందే పింఛన్లను పంపిణీ చేసి లబ్ధిదారుల ఇళ్లల్లో వెలుగులు నింపింది.ప్రభుత్వ ఆదేశాల మేరకు, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో ఒక రోజు ముందే పింఛన్ సొమ్మును పంపిణీ చేస్తున్నారు. నందవరం మండలో ఇబ్రహీంపురం కొట్టాల గ్రామాలలో మండల కన్వీనర్ కాసిం వలి ఆధ్వర్యంలో వివిధ గ్రామాల్లో పింఛన్ల పంపిణీ కార్యక్రమం పండగ వాతావరణంలో ప్రారంభమైంది.స్వయంగా సచివాలయ సిబ్బందితో కలిసి గ్రామాల్లో పర్యవేక్షిస్తూ, ప్రతి లబ్ధిదారునికీ పింఛన్ అందుతోందో లేదో అని దగ్గరుండి పంపిణీ చేశారు.సందర్భంగా మండల కన్వీనర్ కాసిం వలి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ,ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా, మన మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందజేస్తున్నాం.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



చాగలమర్రి మండలంలోని అజీం బ్రిలియంట్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సర్ సి.వి.రామన్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు జి. సతీష్ కుమార్ గారు మాట్లాడుతూ సి వి రామన్ గారు 1928, ఫిబ్రవరి 28 న రామన్ ఎఫెక్ట్ కనుగొన్న జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఈ రోజున జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటారు అని విద్యార్థులకు తెలియజేశారు. సైన్స్ ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లడం, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం ముఖ్యంగా విద్యార్థులలో మూఢ నమ్మకాలను తొలగించి సైన్స్ పట్ల అవగాహన మరియు తార్కిక ఆలోచనలను పెంపొందించడం, సైన్స్ అండ్ టెక్నాలజీ లో జరుగుతున్న కొత్త ఆవిష్కరణల పట్ల అవగాహన కల్పించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం అని అన్నారు. సి వి రామన్ గారి అద్భుత ఆవిష్కరణలకు 1930 లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతిని అందుకున్నారు.

## జెఎన్ యూ విద్యార్థులపై కేంద్రం కక్షసాధింపు చర్య సరైనది కాదు.

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఆళ్లగడ్డ : జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీ విద్యార్థి సంఘ నేతలపై కేంద్ర ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు నిరసనగా ఎస్ ఎఫ్ ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో నాలుగు రోడ్ల కూడలి సెంటర్ లో నిరసన తెలియజేసారని ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష,కార్యదర్శులు అజయ్ , లతీఫ్, మాట్లాడుతూ కుల వివక్షను తొలగించడానికి యుజిసి నిబంధనలను అమలు చేయాలని, తమ సమస్యలు పరిష్కరించాలని పోరాడిన జెఎన్ యూ విద్యార్థి సంఘ నేతలను కేంద్ర ప్రభుత్వం తీహార్ జైల్లో పెట్టడం సిగ్గుమాలిన చర్య అని. ఢిల్లీ పోలీసులు గురువారం రాత్రి 14 మంది జేఎన్ యూ విద్యార్థి సంఘ నేతలపై కేసులు నమోదు చేసి, జైలుకు తరలించారు. ప్రభుత్వ అధికారి విధులను నిర్వర్తించకుండా అడ్డుకున్నారని, శారీరకంగా దాడి చేశారని విద్యార్థులపై అభియోగాలు మోపారు. పాటియాలా హౌస్ కోర్టు విద్యార్థి సంఘ నేతలకు బెయిల్ మంజూరు చేసిన. జైలు అధికారులు వారిని విడుదల చేయలేదంటే ఇది కక్ష సాధింపు చర్యయే వారున్నారు విద్యార్థి సంఘం ఆఫీస్ బేరర్లు అదితి మిశ్రా (అధ్యక్షురాలు), కె.గోపికా బాబు (వైస్ ప్రెసిడెంట్), దానిష్ అలీ (జాయింట్ సెక్రటరీ) సహా 14 మంది విద్యార్థి నేతలను జైలులో పెట్టారు. అరెస్టయిన వారిలో యూనియన్ మాజీ అధ్యక్షుడు నితీష్ కుమార్, ఎస్ఎఫ్ఐ నేతలు శ్యామ్ శశి, వర్కే పరక్కల్ తదితరులు ఉన్నారు. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ వరకూ మార్చ్ నిర్వహించేందుకు ప్రయత్నించిన విద్యార్థులపై పోలీసులు బలప్రయోగం చేయడంతోపాటు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. విద్యార్థులకు శుక్రవారం పాటియాలా హౌస్ కోర్టు బెయిల్ మంజూరు చేసింది.

## భక్తి శ్రద్ధలతో లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం

**మాచవరం, ఉదయం న్యూస్, ఫిబ్రవరి 28 :**



మాచవరం మండలం సింగరాయపాలెం తండా సమీపంలోని సింగరుట్ల శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీ నరసింహ స్వామి (కొండ సింగరయ్య) వారి కళ్యాణం కొండ దిగువన కళ్యాణ మండపంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుణ్య దంపతుల సమేతంగా పీటల మీద కూర్చొని స్వామివారికి తలంబ్రాలు పోశారు. అనంతరం దాతల సహాయంతో కళ్యాణానికి వచ్చిన భక్తులకు మహా అనుమాన కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం అనగా మార్చి ఒకటో తేదీన పిల్లుట్ల గ్రామంలో వసంత సేవ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కళ్యాణానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కళ్యాణం సందర్భంగా చిన్నారులు మహిళలు వేసిన కోలాట ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రం నుండి భక్తుల పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# జాతీయ సైన్స్ దినోత్సవం

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



దేశవ్యాప్తంగా జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని పడకండ్ల లోని కే పి జి హై స్కూల్ ప్రిన్సిపాల్ రఫీ ఆధ్వర్యంలో 62 సైన్స్ ప్రాజెక్టును విద్యార్థులు రూపకల్పన చేసి ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా మాట్లాడుతూ కాంతి కిరణాలపై పరిశోధన సాగించి మొదటి నోబుల్ బహుమతి సాధించిన భారతీయ శాస్త్రవేత్త సర్ సివి రామన్ 250 రూపాయల స్వదేశీ పరికరాలతో ప్రయోగాలకు రూపకల్పన చేసి భారతదేశాన్ని ఒక శక్తివంత దేశంగా ప్రపంచ స్థాయిలో నిలబెట్టిన గొప్ప శాస్త్రవేత్త ఆయన కనిపెట్టిన రామన్ ఎఫెక్ట్ 1928 సంవత్సరం ఫిబ్రవరి 28వ తేదీన ధ్రువీకరించిన రోజును మరియు శాస్త్రవేత్తగా చేసిన కృషికి కేంద్ర ప్రభుత్వం గుర్తించి 1987 వ సంవత్సరం నుండి నేషనల్ సైన్స్ డే దేశవ్యాప్తంగా జరుపుకుంటూ విద్యార్థులలో సైన్స్ ప్రాజెక్ట్ ల మీద అవగాహన కల్పిస్తూ వారిలోని సృజనాత్మకత జ్ఞానాన్ని పెంపొందిస్తూ శాస్త్రవేత్తలుగా తయారుచేసి దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పడమే ఈ సైన్స్ డే యొక్క ముఖ్య లక్షణం. ఈ కార్యక్రమంలో సైన్స్ టీచర్లు కళ్యాణి లక్ష్మి రెడ్డి జమాల్ బాషా పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవ సంబరాలు...

**హోళగుంద ఉదయం న్యూస్**



మండల కేంద్రంలోని ప్రభుత్వం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల బాపూజీ నేతాజీ ఇంగ్లీష్ మీడియం అప్పర్ ప్రైమరీ స్కూల్ నందు శనివారం జాతీయ విజ్ఞాన దినోత్సవ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు డాక్టర్ సివి రామన్ పరిశోధనలకు అనుగుణంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటారు బాపూజీ నేతాజీ పాఠశాలకు చెందిన విద్యార్థులు తమ యొక్క ప్రతిభను ప్రదర్శించి వివిధ రకాలుగా వినూత రీతిలో విజ్ఞానాన్ని ప్రాజెక్టు రూపంలో చేయడం జరిగింది విద్యార్థులు మన దేశ సైంటిస్టులను ఆదర్శంగా తీసుకొని వారి యొక్క ప్రతిభను బయటపెట్టారు అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని కరస్పాండెంట్ లక్ష్మణ గోపీనాథ మల్లికార్జున కోటేష్ నాగప్ప ప్రారంభించారు.. ఉపాధ్యాయులు మరియు విద్యార్థులుజాతీయ విజ్ఞాన ప్రదర్శనను సందర్శించడం జరిగింది అదేవిధంగా మండల కేంద్రంలోని వివిధ ప్రైవేట్ పాఠశాల ప్రభుత్వ పాఠశాలలో కూడా వచ్చి ఈ యొక్క ప్రదర్శనను తిలకించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల యొక్క సృజనాత్మకతను నైపుణ్యాన్ని జోడించి విద్యార్థులను శాస్త్రీయంగా ఆలోచనలకు గురి చేసే విధంగా ప్రదర్శనలు ఉన్నాయని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థులు జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇంచార్జ్ ఎంఈఓ 2 కబీర్ సబ్ పరిశీలించారు విద్యార్థులు మంచిగా హృదయాలు మానవుని చిత్రాలు విద్యార్థుల జ్ఞానతో మంచిగా చిత్రాలను చక్కగా వేశారన్నారు ప్రయోగించారు ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు మరియు న పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

# 13 రకాల విటమిన్లు వాటి ఉపయోగాలు మరియు ఆహార వనరులు:

**డాక్టర్. వి. శ్రావణ్ కుమార్ మెడికేర్ హాస్పిటల్ హుస్నాబాద్ రోడ్ కోహెడ**
**కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్**



డాక్టర్. వి. శ్రావణ్ కుమార్ మెడికేర్ హాస్పిటల్ హుస్నాబాద్ రోడ్ కోహెడ మాట్లాడుతూ మన శరీరం సక్రమంగా పనిచేయాలంటే విటమిన్లు అత్యంత అవసరం. ఇవి శరీరానికి శక్తిని ఇవ్వడమే కాకుండా రోగనిరోధక శక్తిని పెంచి కణాలను రక్షిస్తాయి. సరైన ఆహారం తీసుకుంటే ఎక్కువగా విటమిన్లు సహజంగానే లభిస్తాయి. ఇప్పుడు 13 ముఖ్యమైన విటమిన్లు మరియు వాటి వనరులను వివరంగా తెలుసుకుందాం:విటమిన్ ఎ. విజన్ ప్రొటెక్టర్, విటమిన్ ఎ. కంటి ఆరోగ్యానికి అత్యంత అవసరం మరియు రాత్రి చూపును మెరుగుపరుస్తుంది. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. క్యారెట్లు, చిలగడదుంపలు, బచ్చలికూర, గుమ్మడికాయ, మామిడికాయలు వంటి ఆహారాల్లో ఇది సమృద్ధిగా లభిస్తుంది. పిల్లల ఎదుగుదలలో కూడా ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.విటమిన్ బి1. ఎనర్జీ బూస్టర్విటమిన్ బి1 శరీరానికి శక్తి ఉత్పత్తిలో సహాయపడుతుంది మరియు నాడీ వ్యవస్థను బలపరుస్తుంది. బ్రౌన్ రైస్, శనగలు, పప్పు గింజలు, పొద్దుతిరుగుడు విత్తనాలు, చిక్కుళ్ళు వంటి ధాన్యాల్లో ఇది లభిస్తుంది. ఇది అలసటను తగ్గించడంలో సహాయపడుతుంది. గుండె ఆరోగ్యానికి కూడా ఇది ఉపయోగకరం.విటమిన్ బి2. సెల్ రిపేరర్రిబోఫ్లావిన్ కణాల పునరుద్ధరణలో సహాయపడుతుంది మరియు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. బాదం, పుట్టగొడుగులు, పాలకూర, అవకాడోస్, సోయాబీన్స్, బ్రోకలీ వంటి ఆహారాల్లో ఇది లభిస్తుంది. ఇది శక్తి ఉత్పత్తిలో కూడా పాత్ర పోషిస్తుంది. కంటి ఆరోగ్యానికి కూడా ఇది మేలు చేస్తుంది.విటమిన్ బి3.హార్ట్ హెల్పర్నియాసిన్ గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. వేరుశనగ, శనగలు, హోల్ వీట్, కాలిఫ్లవర్, పప్పు, సోయాబీన్స్ వంటి ఆహారాల్లో ఇది లభిస్తుంది. ఇది కొలెస్ట్రాల్ నియంత్రణలో సహాయపడుతుంది. మెదడు పనితీరుకు కూడా మద్దతు ఇస్తుంది.

విటమిన్ బి5.స్ట్రెస్ ఫైటర్పాంటోథెనిక్ యాసిడ్ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. అవకాడోస్, పుట్టగొడుగులు, తృణధాన్యాలు, బ్రోకలీ, స్వీట్ పొటాటోస్ వంటి ఆహారాల్లో ఇది లభిస్తుంది. ఇది హార్మోన్ల ఉత్పత్తికి అవసరం. శరీర శక్తిని నిలబెట్టడంలో సహాయపడుతుంది.

విటమిన్ బి6. మూడ్ బ్యాలెన్సర్

పిరిడాక్సిన్ మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది మరియు మూడ్‌ను సరిచేస్తుంది. బనానాస్, చికెన్, బంగాళదుంపలు, పాలకూర, పిస్తాపప్పు, వెల్లుల్లి వంటి ఆహారాల్లో ఇది లభిస్తుంది. ఇది రక్తంలో హీమోగ్లోబిన్ తయారీలో సహాయపడుతుంది. ఒత్తిడిని తగ్గించడంలో ఉపయోగకరం.

విటమిన్ బి7. బ్యూటీ విటమిన్

బయోటిన్ జుట్టు, చర్మం మరియు గోళ్ల ఆరోగ్యానికి ముఖ్యమైనది. బాదం, అక్రోట్లు, వేరుశనగ, తృణధాన్యాలు, అరటిపండ్లు, కాలిఫ్లవర్ వంటి ఆహారాల్లో ఇది లభిస్తుంది. ఇది మెటాబాలిజాన్ని మెరుగుపరుస్తుంది. శరీర కణాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది.

విటమిన్ బి9. బ్లడ్ బిల్డర్

ఫోలేట్ కొత్త రక్తకణాల తయారీలో కీలక పాత్ర పోషిస్తుంది. చిక్పీస్, బ్లాక్ బీన్స్, ఆస్పరాగస్, అవకాడోస్, దుంపలు, నారింజలు వంటి ఆహారాల్లో ఇది లభిస్తుంది. గర్భిణీ స్త్రీలకు ఇది అత్యంత అవసరం. రక్తహీనత నివారణలో సహాయపడుతుంది.

విటమిన్ బి12. మెదడు మరియు కండరాల డిఫెండర్

విటమిన్ బి12 నాడీ వ్యవస్థ మరియు కండరాల ఆరోగ్యానికి అవసరం. గుమ్మడికాయ గింజలు, అవిసె గింజలు, జనపనార విత్తనాలు, నువ్వులు మరియు చియా విత్తనాలు వంటి వనరులలో ఇది కొంతమేర లభిస్తుంది. ఇది రక్తకణాల తయారీలో సహాయపడుతుంది. దీని లోపం అలసట మరియు నాడీ సమస్యలకు దారి తీస్తుంది.

విటమిన్ సి. ఇమ్యూనిటీ బూస్టర్

విటమిన్ సి. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. స్ట్రాబెర్రీలు, నారింజ, కివి, బొప్పాయి, బెల్ పెప్పర్స్, టమోటాలు వంటి పండ్లలో ఇది లభిస్తుంది. ఇది చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. గాయాలు త్వరగా మానటానికి సహాయపడుతుంది.

విటమిన్ డి. సన్ షైన్ విటమిన్

విటమిన్ డి. ఎముకల బలానికి అవసరం. సూర్యరశ్మి ద్వారా ఇది సహజంగా లభిస్తుంది. ఆవు పాలు, పుట్టగొడుగులు, ఆకు కూరలు, చీజ్, నువ్వుల గింజలు వంటి ఆహారాల్లో కూడా ఇది ఉంటుంది. కాల్షియం శోషణలో ఇది కీలకం. దీని లోపం ఎముకల బలహీనతకు దారి తీస్తుంది.లి

విటమిన్ ఇ. స్కిన్ షీల్డ్

విటమిన్ ఇ చర్మాన్ని రక్షిస్తుంది మరియు యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. బాదం, పాలకూర, అవకాడోస్, వేరుశనగ, ఆలివ్ మరియు సన్ ఫ్లవర్ ఆయిల్ వంటి వనరుల్లో ఇది లభిస్తుంది. ఇది కణాలను రక్షిస్తుంది. గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది.

విటమిన్ కె. క్లాట్ కంట్రోలర్

విటమిన్ కె. రక్తం గడ్డకట్టడంలో సహాయపడుతుంది. బ్రోకలీ, క్యాబేజీ, బ్రస్సెల్స్ మొలకలు, సోయాబీన్స్, పచ్చి బఠానీలు వంటి ఆహారాల్లో ఇది లభిస్తుంది. ఎముకల ఆరోగ్యానికి కూడా ఇది ఉపయోగకరం. గాయాల సమయంలో రక్తస్రావాన్ని నియంత్రిస్తుంది.. ముఖ్య సూచన:

వైద్యుల సలహా లేకుండా విటమిన్ సప్లిమెంట్లు ఎప్పుడూ తీసుకోవద్దు. అవసరానికి మించిన మోతాదు హానికరంగా మారవచ్చు. సహజమైన ఆహారం ద్వారానే ఎక్కువ విటమిన్లు పొందడం ఉత్తమ మార్గం.

సమతుల్యమైన ఆహారం తీసుకుంటే శరీరానికి అవసరమైన విటమిన్లు సహజంగా లభిస్తాయి. ప్రతి రోజు రంగురంగుల పండ్లు, కూరగాయలు మరియు ధాన్యాలు తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. విటమిన్లు చిన్నవి అయినా శరీరానికి మహత్తరమైన శక్తిని అందిస్తాయి. ఆరోగ్యమే మహాభాగ్యం అని గుర్తుంచుకొని సరైన ఆహారాన్ని ఎంచుకోండి.. డాక్టర్. వి.శ్రావణ్ కుమార్ మెడికేర్ హాస్పిటల్ హుస్నాబాద్ రోడ్ కోహెడ తెలిపారు.

# రాయచోటి మున్సిపల్ కమిషనర్ గా బద్వేల్ వాసి పోకల రమణారెడ్డి ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



అన్నమయ్య జిల్లా రాయచోటి మున్సిపల్ కమిషనర్ గా బద్వేల్ వాసి పోకల రమణారెడ్డిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం సాయంత్రం ఉత్తర్వులు జాలి చేసింది బద్వేల్ కు పోరుగునే ఉన్న బ్రహ్మంగారిమఠం మండలం చౌటపల్లి రమణారెడ్డి సొంత ఊరు కానీ ఆయన బద్వేల్ లోనే ఉంటున్నారు కడప జిల్లాలో కాజీపేట గోపవరం మండలాలకు ఆయన గతంలో తాసిల్దారుగా పని చేశారుపోకల రమణారెడ్డి , ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ ,అమరావతి నందు పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ లో సెక్షన్ ఆఫీసర్ గా పని చేయిచు ప్రమోషన్ మీద గ్రేడ్ -1. మున్సిపల్ కమిషనర్ గా ప్రమోషన్ మీద రాయచోటి మున్సిపల్ కమిషనర్ గా నియమించబడ్డాడు .ఈయన గతంలో కడప జిల్లాలోని గోపవరం మరియు ఖాజీపేట మండలాలలో తహసిల్దార్ గా కూడా పనిచేసి ఉన్నాడు. ఈయన సొంత ఊరు వైయస్ఆర్ కడప జిల్లాలోని బ్రహ్మంగారి మఠం మండలంలోని చౌటపల్లి గ్రామము.



# శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవాలకు డీసీసీబీ చైర్మన్ నారాయణరెడ్డిని ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

బద్వేల్ నియోజకవర్గంలోని అనంతరాజపురం (లక్ష్మీపాళెం) గ్రామంలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వార్షిక మహోత్సవాలు ఈ నెల 26వ తేదీ నుండి మార్చి 8వ తేదీ వరకు వైభవంగా నిర్వహించబడుతున్నాయిఈ కార్యక్రమానికి కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ని ఆహ్వానించన ఆలయ కమిటీ సభ్యులు ఉ కూటమి నాయకులు.

# ఉరుకుంద ఈరన్న స్వామి ట్రస్ట్ బోర్డా డైరెక్టర్ సుధాకర్ కి ఘనంగా సన్మానశీ

**హెుళగుంద ఉదయం న్యూస్**



ఈ సందర్భంగా శనివారం ఏపీ కురవ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప టీడీపీ యువనాయకుడు రాజేంద్ర గౌడ్ కార్యక్రమానికి హాజరై సుధాకర్ ప్రమాణ స్వీకార వేడుకలో పాల్గొన్నారు.అనంతరం ఆయనను శాలువాతో సన్మానించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. గ్రామాభివృద్ధి ప్రజాసేవలో ఆయన విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.అదేవిధంగా ప్రసిద్ధి చెందిన ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కూడా దేవేంద్రప్ప యువ నాయకుడు రాజేంద్ర గౌడ్ సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అయ్యప్ప గారు, టీడీపీ నాయకులు మంగళి వెంకటేష్ , కురవ మల్లికార్జున , అలాగే టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు మలి సిద్ధు గారు పాల్గొని అభినందనలు తెలిపారు.

# 27వ వార్డులో పింఛన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే బివి. జయనేశ్వర్ రెడ్డి

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్**



ప్రతినిధి ఎమ్మిగనూరు పట్టణంలోని 27వ వార్డు టీబీపీ కాలనీలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వృద్ధాప్య, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు పింఛన్లు అందజేశారు.ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ సంక్షేమ పథకాల ద్వారా పేదల జీవితాల్లో మార్పు తీసుకురావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. అలాగే తాగునీరు, డ్రైనేజ్ వ్యవస్థ, సీసీ రోడ్లు, విద్యుత్ స్తంభాలు మరియు వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవ పథకాలతోపాటు డీఎస్సీ మరియు కానిస్టేబుల్ నియామకాలు చేపట్టిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ మరియు సిబ్బంది, పట్టణ మరియు వార్డు కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారులతో పలు అంశాల గురించి పశువుల డాక్టర్ల తో జిల్లా కలెక్టర్ కె. హైమావతి జూమ్ సమావేశం ద్వారా సమీక్ష నిర్వహించారు

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**




ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు.

కేంద్ర ప్రభుత్వం నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ మాంసం ఉత్పత్తి పెంచడమే కాకుండా తద్వారా ఉపాధి కోసం ఎదురుచూసే వారికి ఆదాయం పెంపొందించేందుకు రైతులకు గుర్తించాలని తెలిపారు.

జిల్లాలో పశు సంపద ను ప్రతి రైతును కలిసి పశువులకు ఎన్ డి ఎల్ ఎం యాప్ లో ఆధార్ సీడింగ్ ప్రక్రియ రోజు వారిగా ఒక పూర్తి చెయ్యాలని తెలిపారు.

8వ విడత ఎఫ్ఎండి వాక్సినేషన్ మార్చి 2026 లో పూర్తి చెయ్యాలని తెలిపారు.

పశు ఔషద విక్రయ కేంద్రాల ఏర్పాటు, పిఎఫ్ఎంఎస్ ఎఫ్ఎండి వ్యాక్సినేషన్ రెమ్యూనరేషన్ పబ్లిసిటీ ఫేషియల్ రికగ్నేషన్ అటెండెన్స్, ఇంటిగ్రేటెడ్ శాంపిల్ సర్వీస్ స్కీం, నేషనల్ ఆర్టిఫిషియల్ ఇన్ సెమినేషన్ ప్రోగ్రాం మరియు సెక్స్ స్టోరేజ్ సిమెంట్ ప్రోగ్రామ్స్ లను సైతం పూర్తి చెయ్యాలని ఆదేశించారు.

పశు వైద్యశాలలో డాక్టర్లు రైతులకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలని పశువులకు మంచి వైద్యం, వ్యాక్సిన్లు వెయ్యాలని తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కొండల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# గువ్వలకుంట పాఠశాలలోజాతీయ విజ్ఞాన దినోత్సవ కార్యక్రమం

**ఆత్మకూరు ఉదయం న్యూస్ కొత్తపల్లి :**




ఉన్నత పాఠశాల గువ్వలకుంట్ల నందు జాతీయ విజ్ఞాన దినోత్సము సందర్భముగా సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని గౌరవనీయులు మండల విద్యాశాఖాధికారి అయిన శ్రీ. ఖ. నాగరాజు గారు ఉదయము 10:00 గంటలకు ప్రారంబోత్సవము చేయడం జరిగింది. ఈ సైన్స్ ఎగ్జిబిషన్ నందు పాఠశాల విద్యార్థులు 46 ప్రాజెక్టు లను 3 విభాగాలుగా ఏర్పాట చేయడం అందులో ప్రతివిభాగం నుండి ప్రధమ, ద్వితీయ,తృతీయ బహుమతులు మండల విద్యా శాఖ వారు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో పని చేయుచున్న సైన్సు ఉపాధ్యాయులు అయిన శ్రీ.ా. నూరుల్లా ాూజూ) గారిని , శ్రీ బి. నిజమోద్దీన్ గారిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాశాఖఅధికారి గారు మాట్లాడుతూ విద్యార్థులు అందరు ప్రాజెక్టులు చక్కగా ఏర్పాటు చేశారు మరియు ఇటువంటి కార్య క్రమాల వలన విద్యార్థుల్లో శాస్త్రీయవైఖరి, సృజనాత్మక ఆలోచన, పరిశీలన శక్తులు బాగా అభివృద్ధి చెందు తాయని తిలియ చేయడం జరిగింది. మరియు ఎవశీ 2 ఇనాయతుల్లా గారు మాట్లాడుతూ పిల్లలందరు చక్కగా శాస్త్రయ ఆలోచనలు, నూతన ఆవిష్కరణల వైపు ప్రయాణించ వలెనని తెలియచేయడం జరిగింది మరియ ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# భక్తులతో పరవశించిన శ్రీ సర్వ లక్ష్మీ నరసింహ స్వామి గుడి

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



భక్తులకు అన్నప్రసాదాలు ఏర్పాటు చేసిన ఆలయ ఈవో సాయి జయచంద్ర రెడ్డి, నాగేంద్ర మహాదేవపురం పొలిమేరలో గల గిద్దలూరు రహదారిలో వెలిసినటువంటి శ్రీ సర్వ లక్ష్మీ నరసింహ స్వామి గుడికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నట్లు ఆలయ ఈవో సాయి జయచంద్రారెడ్డి,టిడిపి నాయకుడు నాగేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సర్వ లక్ష్మీ నరసింహ స్వామి గుడికి శనివారం భక్తులు పలు జిల్లాల నుంచి పోటెత్తారు భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా చేసి దర్శనానికి వచ్చిన భక్తులకు రాజేశ్వరి గ్రూపు సభ్యులు స్వామివారి సేవకు పాల్గొని అన్న ప్రసాదాలను ఏర్పాటు చేసినట్లు ఆలయ ఈవో సాయి జయచంద్ర రెడ్డి టిడిపి నేత నాగేంద్ర ఆలయ ప్రధాన అర్చకుడు పవన్ కుమార్ శర్మ, రంగనాయకులు అదేవిధంగా ఆలయ సిబ్బంది చిన్న,మధు,పాములేటి,తదితరులు పాల్గొన్నారు.

# కోటకందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఘనంగా సైన్స్ వేడుకలు

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**




ఆళ్లగడ్డ మండలం కోట కందుకూరు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు శకుంతలమ్మ మాట్లాడుతూ సైన్స్ నిత్యజీవితంలో ఒక భాగం అని తెలియజేశారు. సైన్స్ ఉపాధ్యాయులు కృష్ణవేణి, సంజీవరాయుడులు మాట్లాడుతూ ఫిబ్రవరి 28 భారత దేశంలో ప్రతి సంవత్సరం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటారని భారతీయ భౌతిక శాస్త్రవేత్త సర్ సివి రామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ కనుగొన్న జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటారని తెలియజేశారు. విద్యార్థులు పలు రకాల సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. వీటిలో హైడ్రాలిక్ బ్రిడ్జ్ ఆకర్షణగా నిలిచింది. యోగ ప్రాధాన్యతను గురించి చిన్నారి మధురశ్రీ యోగా చిత్రపటమును వివరించడమే కాకుండా యోగాసనాలు కూడా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిరణ్, నాగేశ్వర్ రెడ్డి, కన్నయ్య, నాగభూషణ్ రెడ్డి, బుచ్చిబాబు, రవి పాల్గొన్నారు.

# యం.వి. ఫౌండేషన్ పూర్వ విద్యార్థుల మరియు కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించడం జరిగింది

చదువుల తల్లి శాంతసిన్హా గారి స్ఫూర్తిదాయక సందేశం –
– 300 మంది ఉపాధ్యాయులు, విద్యార్థుల పాల్గొనడం

ఈరోజు నిర్వహించిన విద్యా సదస్సుకు ముఖ్య అతిథిగా పద్మశ్రీ, రామన్ మెగసేసే అవార్డు గ్రహీత, జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మాజీ చైర్పర్సన్ శ్రీమతి శాంతసిన్హా గారు విచ్చేసి కార్యక్రమాన్ని శోభాయమానం చేశారు.సుమారు 300 మంది ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్న

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి సమావేశానికి సభ అధ్యక్షులు అరుణ కుమారి ఎస్ విజయభాస్కర్ ఈ సమావేశంలో శాంతసిన్హా గారు బాలల హక్కులు, సమాన విద్యావకాశాలు, బాల కార్మిక నిర్మూలన వంటి అంశాలపై స్ఫూర్తిదాయక ఉపన్యాసం అందించారు.విద్య ప్రతి బాలుడి హక్కు అని, సమాజంలో మార్పు తీసుకురావాలంటే ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని ఆమె పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తన స్వప్నాలను నెరవేర్చుకునేలా విద్యా వ్యవస్థ బలోపేతం కావాలని ఆమె ఆకాంక్షించారు. యం వి




ఫౌండేషన్ నేషనల్ కోఆర్డినేటర్ వెంకటరెడ్డి గారు ఎం వి ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ జె భాస్కర్ గారు యంవి ఫౌండేషన్ హరిహార రెడ్డి గారు లక్ష్మీనారాయణ, మాధవ కృష్ణా గారు రంగనాథ్ గారు పూర్వపు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆమె సందేశాన్ని ఆసక్తిగా ఆలకించారు. చివరగా నిర్వాహకులు శాంతసిన్హా గారిని సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

# రిజిస్ట్రేషన్లకు యాజమాని ఆధార్, సెల్ నెంబర్ తప్పనిసరిగా పొందుపరచండి.

## డి.కె.టి., ప్రభుత్వ, భూముల రిజిస్ట్రేషన్ లో తగు జాగ్రత్తలు పాటించండి.

**కమిషనర్ ఎన్.మౌర్య.**





భూములు రిజిస్ట్రేషన్ బదిలీ ప్రక్రియలో సంబంధిత యాజమాని ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య రిజిస్ట్రేషన్, నగరపాలక సంస్థ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ కమిషనర్ కార్యాలయంలో నగరంలో భూములు రిజిస్ట్రేషన్, ఆటో మ్యూటేషన్ తదితర అంశాలపై జిల్లా రిజిస్టర్, సబ్ రిజిస్ట్రార్లు, మునిసిపల్ రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బందితో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భూముల రిజిస్ట్రేషన్ ఆటో మ్యూటేషన్ ప్రక్రియలో కొన్ని సాంకేతిక ఇబ్బందులు ఉన్నట్లు మా దృష్టికి వచ్చిందని తెలిపారు. సాధారణంగా భూములు బదిలీ ప్రక్రియలో డాక్యుమెంట్ రైటర్ ఫోన్ నెంబర్లు ఇచ్చే వారని, దీనివల్ల రిజిస్ట్రేషన్ సమయంలో ఆ నెంబర్లకు సంబంధిత సమాచారం వెళుతుందని తెలిపారు. అలా కాకుండా భూమి యజమానికి సంబంధించిన ఆధార్ కార్డు ఫోన్ నెంబర్లు తప్పనిసరిగా ఇవ్వాలని, రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సంబంధించిన పూర్తి సమాచారం వారికే నేరుగా చేరుతుందని తెలిపారు. ఖాళీ స్థలాల మ్యూటేషన్ జరిగినప్పుడు ఖాళీ స్థలాలకు మూడు సంవత్సరాల పన్ను తప్పక చెల్లించాలని తెలిపారు. ఆ విషయాన్ని యాజమాన్యానికి తెలియజేయాలని, అందుకు యాజమాన్యం కూడా సిద్ధంగా ఉండాలన్నారు. డి.కె.టి. భూములు రిజిస్ట్రేషన్ సమయంలో పక్క సర్వే నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఇది సరైనది కాదని హెచ్చరించారు. డీకేటి భూముల రిజిస్ట్రేషన్ సమయంలో తప్పనిసరిగా ఈసీని పరిశీలించి, రిజిస్ట్రేషన్ చేయాలని ఆదేశించారు. గిఫ్ట్ భూముల రిజిస్ట్రేషన్ వ్యవహారంలో రిజిస్ట్రేషన్ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. మ్యూటేషన్ కు సంబంధించిన మొత్తం పైకం చెల్లించిన తర్వాతే రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేయాలని సూచించారు. రిజిస్ట్రేషన్ సమయంలో భూములకు సంబంధించి పాత అసెస్మెంట్ ఉంటే దాన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సంబంధిత యాజమాన్యం తప్పకుండా తెలియజేయాలన్నారు. టీడిఆర్ ల వ్యవహారంలో ఇంటి డోర్ నంబర్లను వాణిజ్య వినియోగం కింద మార్చి రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు తెలిసిందన్నారు. డోర్ నెంబర్లు పక్కాగా పరిశీలించి రిజిస్ట్రేషన్లు జరిగేలా ఆదేశాలు ఇచ్చారు. ప్రతి రోజు జరిగే రిజిస్ట్రేషన్ వివరాలు ఆధార్, సెల్ నంబర్లతో సహా ఇస్తే ఎటువంటి అవకతవకలు జరగకుండా ఉంటుందని తెలిపారు. నగరపాలక సంస్థ రెవిన్యూ అధికారులు రిజిస్టార్ కార్యాలయం అధికారులు సమన్వయం చేసుకుని ప్రజలకు ఇబ్బంది లేకుండా ఆటో మ్యూటేషన్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఉప కమిషనర్ అమరయ్య, జిల్లా రిజిస్టార్ శ్రీరామ్, తిరుపతి, రేణిగుంట సబ్ రిజిస్టార్లు నీరజ, బాలాజీ, నగరపాలక సంస్థ రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి,సర్వేయర్ కోటేశ్వరరావు, రెవిన్యూ అధికారులు,

# తెర్నేకల్ గ్రామంలో జరిగిన వాల్మీకి విగ్రహా ఆవిష్కరణ లో పాల్గొన్న ఆలూరు టిడిపి ఇంచార్జి వైకుంఠం జ్యోతి, జనసేన ఇంచార్జి తెర్నేకల్ వెంకప్ప





**ఉదయం న్యూస్ :దేవనకొండ ఫిబ్రవరి 28**

ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి, జనసేన ఇన్చార్జి తెర్నేకల్ వెంకప్ప మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠ శివప్రసాద్ లి మరియు వారి తనయులు లివైకుంఠం శ్రీరాములు ఎన్నారై డాక్టర్ వైకుంఠం సాయి దినేష్ లి పాల్గొన్నారు

ముందుగా తేర్నెకల్ గ్రామ నాయకులు వాల్మీకి సోదరులు భారీ గజమాలతో స్వాగతం పలికారు అనంతరం మాధవస్వామి తిరుణాల సందర్భంగా రథం దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో తెలుగుదేశం జిల్లా అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మ జనసేన ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ తేర్నెకల్ వేంకప్ప ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బిల్లెకల్ వెంకటేశ్వర్లు అస్పరి మాజీ ఎంపీపీ కృష్ణ యాదవ్ ఆలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సుదర్శన్ యాదవ్ సొసైటీ డైరెక్టర్ ముత్తుకూరు మల్లికార్జున మండల కన్వీనర్ విజయ్ భాస్కర్ గౌడ్ సొసైటీ చేర్మెన్ రాజశేఖర్ గౌడ్

మంత్రాలయం మండల సొసైటీ చేర్మెన్ రామకృష్ణ రెడ్డి మాజీ జడ్పీటీసీ రాంభీమ్ నాయుడు రామారావు నాయుడు మల్లికార్జున గౌడ్ రాజు గోపాల్ గౌడ్ ఆకుల వీరేష్ బండిగింజల రంగన్న కప్పట్రాళ్ల మల్లికార్జున సర్పంచులు నాగరాజు గౌడ్ వెలమకూరు భాస్కర్ వెంకటస్వామి గౌడ్ గుడిమిరాళ్ల కౌలుట్ల దేవేంద్ర గౌడ్ బండపల్లి శ్రీనివాసులు చిన్న వెంకప్ప బాటమీద రాజు పరామల నాగేష్ కొలంట్ల తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు

# టిడిపి ప్రభుత్వంలోని ముందుగా వృద్ధులకు పింఛన్ పంపిణీ

**హోళగుంద ఉదయం న్యూస్**

మండల పరిధిలో గజ్జహల్లి హోళగుంద గ్రామంలో ఆలూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో గజ్జహల్లి కూటమి నాయకుల అధ్యక్షతన ఒకరోజు ముందుగానే పెన్షన్ల పండుగ వాతావరణం నెలకొంది. లబ్ధిదారుల కళ్ళలో ఆనందం, దేశంలో ఎక్కడా లేనివిధంగా మార్చి నెల ఒకటో తేదీ ఆదివారం కావడంతో ఫిబ్రవరి 28 పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది. నెల తిరగకముందే చేతికి నగదు అందడంతో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్యమార్కెట్ యార్డ్ డైరెక్టర్ నబి రసూల్ కురువ బీరప్ప స్వర్ణ గ్రామ సిబ్బంది కూటమి నాయకులు పాల్గొన్నారు.



# పెన్షన్ల ముందస్తు పంపిణీ

**లబ్ధిదారులకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది**

**నంద్యాల, ఫిబ్రవరి 28:-**

ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ సందర్భంగా లబ్ధిదారుల కళ్లలో ఆనందం కనిపించడం ప్రభుత్వానికి గొప్ప సంతృప్తినిస్తోందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎండి ఫరూక్ అన్నారు. శనివారం నంద్యాల పట్టణం లోని సద్దులపేట, బుడగ జంగాల వీధిలో నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రితో పాటు జి. రాజకుమారి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పింఛన్ మొత్తాన్ని దశలవారీగా పెంచిన ఘనత నారా చంద్రబాబు నాయుడుదేనని తెలిపారు. గతంలో రూ.200గా ఉన్న పింఛన్‌ను రూ.1,000కు, అనంతరం రూ.2,000కు పెంచినట్లు పేర్కొన్నారు. ఇటీవల అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.3,000గా ఉన్న పింఛన్‌ను రూ.4,000కు పెంచుతూ, అదనంగా మూడు నెలల పెంపు మొత్తాన్ని కలిపి తొలి నెలలోనే రూ.7,000 చొప్పున లబ్ధిదారులకు అందజేసినట్లు వివరించారు. ప్రతి నెల 1వ తేదీన పింఛన్ పంపిణీ జరుగుతుందని, ఒకటవ తేదీ ఆదివారం వంటి సెలవు రోజు వస్తే ముందస్తుగా పింఛన్ అందజేస్తున్నామని మంత్రి తెలిపారు. మార్చి 1వ తేదీ ఆదివారం కావడంతో, రాష్ట్రవ్యాప్తంగా ఒక రోజు ముందుగానే ఫిబ్రవరి 28న పింఛన్లు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. నంద్యాల పట్టణం సహా జిల్లాలోని అన్ని వార్డులు, గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, జిల్లాలో ప్రతి నెలా ఒకటో తేదీన సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ జరుగుతుందని తెలిపారు. ఈసారి మార్చి 1 ఆదివారం కావడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడకుండా ఫిబ్రవరి 28న ముందస్తుగా పంపిణీ చేపట్టామని చెప్పారు. నంద్యాల జిల్లాలో దాదాపు 2,16,000 మంది లబ్ధిదారులకు సుమారు రూ.92 కోట్ల పింఛన్ మొత్తాన్ని పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. జిల్లాలో సుమారు 4,700 మంది పింఛన్ డిస్బర్స్‌మెంట్ అధికారులు లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు అందజేస్తున్నారని తెలిపారు. ప్రతి నెలా సుమారు 97 శాతం పంపిణీ విజయవంతంగా పూర్తవుతోందని పేర్కొన్నారు.బుడగజంగం కాలనీలో కలెక్టర్ స్వయంగా పర్యటించి లబ్ధిదారుల యోగక్షేమాలు తెలుసుకున్నారు. వారి కుటుంబ పరిస్థితులు, పిల్లల విద్య, జీవనోపాధి అవకాశాలపై ఆరా తీశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి ప్రతి అర్హుడికి చేరేలా జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. త్వరలోనే ఆ కాలనీలో వార్డు సభ నిర్వహించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని అవసరమైన సేవలు మరింత సమర్థవంతంగా అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ విశ్వనాథ్, నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, ఎమ్మార్వో శ్రీనివాసులు, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది ఉత్సవాలను పటిష్టంగా నిర్వహించాలి

**నంద్యాల, ఫిబ్రవరి 28:-**

శ్రీశైలంలో మార్చి 16 నుంచి 20 వరకు నిర్వహించనున్న ఉగాది ఉత్సవాలను ఘనంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆమె ఉత్సవ ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించారు.జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉగాది పర్వదినం సందర్భంగా శ్రీశైలం క్షేత్రానికి ఉమ్మడి తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక రాష్ట్రం నుంచి కూడా భారీగా భక్తులు తరలివస్తారని తెలిపారు. గత సంవత్సరం సుమారు 7 లక్షల మంది భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారని, ఈ సంవత్సరం కూడా అదే స్థాయిలో రద్దీ ఉండే అవకాశమున్నందున ముందస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు పేర్కొన్నారు. మార్చి 2వ తేదీ నుంచి పాదయాత్ర భక్తులకు అనుమతి ఉంటుందని వెల్లడించారు.త్రాగునీరు -- వైద్య సదుపాయాలుభక్తులకు సమృద్ధిగా త్రాగునీరు అందించేందుకు రోజుకు 4 నుంచి 5 లక్షల నీటి బాటిళ్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. నీటి నాణ్యతను క్రమం తప్పకుండా పరీక్షించాలని ఆదేశించారు. మార్చి 8వ తేదీ నుంచి ప్రధాన ప్రదేశాలు, పార్కింగ్ స్థలాలు, పాదయాత్ర మార్గాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి రొటేషన్ పద్ధతిలో వైద్యులను అందుబాటులో ఉంచాలని డిఎంహెచ్ఓను ఆదేశించారు. బయో మెడికల్ వ్యర్థాలను ప్రత్యేకంగా రెడ్ కలర్ డస్ట్‌బిన్లలో సేకరించి తక్షణం నిర్వహించాలని సూచించారు.పారిశుద్ధ్యం -- మౌలిక వసతులుఆర్‌డబ్ల్యుఎస్, పంచాయతీ రాజ్ శాఖలు సమన్వయంతో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించాలని పేర్కొన్నారు. భక్తులు వినియోగించిన ప్లాస్టిక్ బాటిళ్లు, ఇతర వ్యర్థాలను నిర్దిష్ట ప్రదేశాల్లో సేకరించేలా చర్యలు తీసుకోవాలని ఆలయ ఈఓను ఆదేశించారు. గాలివానలు వచ్చినా షెడ్లు, తాత్కాలిక నిర్మాణాలు దృఢంగా ఉండేలా ఆర్ అండ్ బి శాఖ తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. విద్యుత్ తీగలు వేలాడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**పార్కింగ్ - ట్రాఫిక్ నిర్వహణ**

పార్కింగ్ ప్రదేశాల్లో తగినంత వెలుతురు, త్రాగునీటి సదుపాయం కల్పించడంతో పాటు వాహనాలు మొరాయించినపుడు తరలించేందుకు క్రేన్లు, టోయింగ్ వాహనాలు మెకానిక్స్‌తో సహా సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. లింగాలగట్టు, పాతాళగంగా ప్రాంతాల్లో ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని మత్స్య శాఖకు సూచించారు.

**భక్తుల సౌకర్యం - భాషా సేవలు**

తెలుగు, కన్నడ భక్తుల కోసం 'మే ఐ హెల్ప్ యూ' డెస్క్‌లను పెంచాలని, ముఖ్యంగా కన్నడ భక్తులు అధికంగా వచ్చే ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని తెలిపారు. పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా కన్నడలోనూ ప్రకటనలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిత్యావసర వస్తువులు అధిక ధరలకు విక్రయించకుండా పర్యవేక్షణ చేయాలని, భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.

**దర్శన ఏర్పాట్లు**

రోజుకు 8,000 నుంచి 10,000 మందికి స్లాట్ విధానంలో దర్శనం కల్పించనున్నట్లు తెలిపారు. ఒక్కో స్లాట్ రెండు గంటల పాటు ఉండగా, మొత్తం ఎనిమిది గంటలు స్లాట్ దర్శనం నిర్వహిస్తారు. మిగిలిన సమయంలో ఉచిత దర్శనం కొనసాగుతుంది. స్పర్శ దర్శనం ప్రారంభానికి గంటన్నర ముందే ఉచిత దర్శనం క్యూ లైన్లను ఖాళీ చేసేలా సమన్వయం చేసుకోవాలని సూచించారు.జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ మాట్లాడుతూ భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దర్శన సమయాల వివరాలు డిస్ప్లే బోర్డులపై స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. పార్కింగ్ నిర్వహణ, విద్యుత్ భద్రత, టోల్ మినహాయింపు (మార్చి 16--19 వరకు), పాతాళగంగా బోటు సేవలలో భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. భక్తుల రద్దీని బట్టి 6వ తేదీ నుంచి వాలంటీర్లను నియమించే అంశంపై చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కర్ణాటక, అనంతపురం ప్రాంతాల నుంచి వాలంటీర్లను సమీకరించనున్నట్లు చెప్పారు. కన్నడ భాష తెలిసిన పోలీసు సిబ్బందిని కర్నూలు జిల్లా నుంచి రప్పించేందుకు ఇప్పటికే లేఖ రాసినట్లు వెల్లడించారు.ఆత్మకూరు అటవీ శాఖ డిడి విఘ్నేష్ అపూర్వ మాట్లాడుతూ అటవీ ప్రాంతాల గుండా వచ్చే పాదయాత్ర మార్గాల్లో ఫైర్ వాచర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రధాన పాయింట్ల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. అంతకుముందు దేవస్థాన ఈఓ శ్రీనివాసులు ఉగాది ఉత్సవాల ఏర్పాట్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రామునాయక్, ఆర్డీఓలు, డిఎస్పీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భూసార పరీక్ష కేంద్రాల ద్వారా రైతులకు సమగ్ర సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి గణియా**

**నంద్యాల, ఫిబ్రవరి 28:-**

రైతులకు భూసార పరీక్ష కేంద్రాల ద్వారా అవసరమైన సేవలను సమర్థవంతంగా అందజేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వ్యవసాయ అధికారులను ఆదేశించారు. శనివారం నంద్యాల పట్టణంలోని పాత మార్కెట్ యార్డు ప్రాంగణంలో ఉన్న భూసార పరీక్ష కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు కలెక్టర్ వెంట ఉన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భూసార పరీక్షల ద్వారా నేలలో ఉన్న పోషకాల లోపాలను గుర్తించి, అవసరమైనంత మేరకే ఎరువులను వినియోగించేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అవసరానికి మించి రసాయన ఎరువులు వినియోగించకుండా ఉండటం ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని నివారించవచ్చని సూచించారు. ఖరీఫ్ సీజన్‌లో 22 వేల మట్టి నమూనాలను సేకరించి వాటికి సంబంధించిన సాయిల్ హెల్త్ కార్డులు (మట్టి ఆరోగ్య పరీక్ష కార్డులు) రైతులకు అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా వ్యవసాయ మరియు ప్రకృతి వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతుల పొలాల నుండి 20 వేల మట్టి నమూనాలను సేకరించి వారికి కూడా సాయిల్ హెల్త్ కార్డులు అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు 14 వేల మట్టి నమూనాల పరీక్షలు ప్రారంభమైనట్లు తెలియజేస్తూ, మార్చి నెలాఖరులోగా అన్ని నమూనాల పరీక్షలను పూర్తి చేయాలని భూసార పరీక్ష కేంద్ర సిబ్బందికి ఆదేశించారు.భూసార పరీక్ష కేంద్రానికి అవసరమైన మున్సిపల్ తాగునీటిని నిరంతరంగా సరఫరా చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు. కేంద్రంలో పరీక్షలు నిర్వహించేందుకు, మట్టి నమూనాలు భద్రపరచేందుకు అదే భవనంలో ఉన్న రెండు గదులను కేటాయించాలని సిబ్బంది కోరగా, మార్కెట్ కమిటీ సెక్రటరీ మరియు ఛైర్మన్‌తో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అలాగే, కేంద్రానికి అవసరమైన విద్యుత్ సదుపాయం, రసాయనాల నిల్వ కోసం అలమారాలు తదితర మౌలిక వసతుల కోసం ప్రతిపాదనలు సమర్పిస్తే వాటిపై తగు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.డిఐపిఆర్ఓ, నంద్యాల వారి ద్వారా జారీ




# అర్ష్‌దీప్ సింగ్ సరికొత్త చరిత్ర

ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026లో టీమిండియా జైత్రయాత్ర కొనసాగుతోంది. గురువారం చెన్నై వేదికగా జరిగిన సూపర్-8 పోరులో భారత్ 72 పరుగుల తేడాతో జింబాబ్వేను చిత్తు చేసింది. ఈ విజయంతో భారత్ సెమీఫైనల్ బెర్త్‌కు అడుగు దూరంలో నిలిచింది. ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 256 పరుగులు చేసింది. ఇది టీ20ల్లో భారత్‌కు అత్యధిక స్కోరు కాగా, వరల్డ్ కప్ చరిత్రలో రెండో అతిపెద్ద స్కోరు. బ్యాటర్లు శివాలెత్తిన వేళ, బౌలింగ్‌లో అర్ష్‌దీప్ సింగ్ సరికొత్త రికార్డులతో చరిత్ర సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో టీమిండియా యువ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ రికార్డుల వేట సాగించాడు. జింబాబ్వేపై 4 ఓవర్లలో కేవలం 24 పరుగులిచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టాడు. ఈ క్రమంలో టీ20 వరల్డ్ కప్ చరిత్రలో భారత్ తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ఇప్పటివరకు 33 వికెట్లతో అగ్రస్థానంలో ఉన్న జస్ప్రీత్ బుమ్రాను అర్ష్‌దీప్ అధిగమించాడు. కేవలం 19 మ్యాచుల్లోనే అర్ష్‌దీప్ 35 వికెట్లు తీసి ఈ ఘనత సాధించడం విశేషం. బుమ్రా 23 మ్యాచుల్లో 33 వికెట్లు తీయగా, అశ్విన్ (32 వికెట్లు), హార్దిక్ పాండ్యా (29 వికెట్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. అంతేకాకుండా టీ20 వరల్డ్ కప్ చరిత్రలో ఒక లెఫ్ట్ ఆర్మ్ పేసర్‌గా అత్యధిక వికెట్లు తీసిన ప్రపంచ రికార్డును కూడా అర్ష్‌దీప్ తన పేరిట రాసుకున్నాడు. న్యూజిలాండ్ స్టార్ బౌలర్ ట్రెంట్ బౌల్ట్ (34 వికెట్లు) రికార్డును అతను బద్దలు కొట్టాడు. 257 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన జింబాబ్వేను భారత బౌలర్లు కట్టడి చేశారు. ఆ జట్టు ఓపెనర్ బ్రయన్ బెనెట్ (97 నాటౌట్) ఒంటరి పోరాటం చేసినా, మిగిలిన వారు విఫలమవడంతో జింబాబ్వే 184 పరుగులకే పరిమితమైంది. అర్ష్‌దీప్ మినహా మిగిలిన భారత బౌలర్లు పరుగులు ధారాళంగా సమర్పించుకోవడం కొసమెరుపు. భారత్ సాధించిన ఈ విజయంతో సౌతాఫ్రికా సెమీఫైనల్‌కు అర్హత సాధించగా, గ్రూప్-1 నుంచి రెండో సెమీస్ బెర్త్ కోసం భారత్, వెస్టిండీస్ మధ్య పోటీ నెలకొంది. ఆదివారం వెస్టిండీస్‌తో జరగబోయే మ్యాచ్‌లో గెలిస్తే భారత్ అధికారికంగా సెమీస్ చేరుతుంది. బ్యాటింగ్‌లో అభిషేక్ శర్మ విధ్వంసానికి సునీల్ గవాస్కర్ వంటి దిగ్గజాలే ఫిదా అవ్వగా, బౌలింగ్‌లో అర్ష్‌దీప్ సింగ్ స్వదేశీ బుమ్రాగా తన ముద్ర వేస్తున్నాడు.





# శ్రీలంక జట్టులో భారీ మార్పులు..

టీ20 వరల్డ్ కప్ 2026లో దారుణ ప్రదర్శన తర్వాత శ్రీలంక క్రికెట్ జట్టులో మార్పులు చోటుచేసుకోనున్నాయి. సహ-ఆతిథ్య దేశం అయిన శ్రీలంక జట్టు టోర్నమెంట్ సూపర్-8 దశ నుండే నిష్క్రమించడం జట్టుకు, అభిమానులకు తీవ్ర నిరాశ కలిగించింది. పొట్టి ప్రపంచ కప్‌లో లంక ప్రదర్శన ప్రభావం జట్టు కెప్టెన్, సెలక్షన్ కమిటీపై పడే అవకాశం ఉంది. కెప్టెన్ దాసున్ షనకను తొలగిస్తారని మాజీ క్రికెటర్లు అంచనా వేశారు.గ్రూప్ స్టేజ్‌లో వరుసగా 3 మ్యాచ్‌లు గెలిచి అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చిన శ్రీలంక జట్టుపై భారీ అంచనాలు ఉన్నాయి. అయితే లంక జట్టు సూపర్-8కు చేరుకోగానే, దాని ప్రదర్శన దారుణంగా తయారైంది. సూపర్ 8 పోరులో తొలి మ్యాచులో ఇంగ్లాండ్‌తో ఓటమి చవిచూసింది. ఆ తర్వాత న్యూజిలాండ్ సైతం లంకేయుల్ని తేలికగా ఓడించింది. ఈ రెండు వరుస ఓటములతో శ్రీలంక జట్టు దాదాపు సెమీఫైనల్ రేసు నుంచి తప్పుకున్నట్లే. 2014లో టీ20 వరల్డ్ కప్ గెలిచిన శ్రీలంక జట్టు, గత కొన్ని సంవత్సరాలుగా మేజర్ టోర్నమెంట్లలో టాప్-4 కి కూడా చేరుకోలేకపోతోంది. స్వదేశంలో ఆడటం కలిసొచ్చే అంశమైనా తీవ్రంగా నిరాశపరుస్తూ లంక జట్టు అంచనాలను అందుకోలేకపోయింది. మరోసారి ప్రపంచ కప్ నెరవేరకుండానే, కనీసం తుది పోరుకు సైతం చేరకుండానే ఇంటి బాట పట్టింది. దాంతో లంక క్రికెట్ బోర్డు కీలక నిర్ణయాలు తీసుకోనుంది. ఏఎఫ్‌పీ నివేదిక, వార్తా సంస్థల సమాచారం ప్రకారం, టీ20 వరల్డ్ కప్ 2026 ముగిసిన తర్వాత శ్రీలంక క్రికెట్ బోర్డు తమ జట్టు ప్రదర్శనను రివ్యూ చేయనుంది. ఆ తర్వాత కెప్టెన్ దసున్ షనక, జాతీయ సెలక్టర్లను తొలగించడం వంటి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. కొంతమంది తమ పదవుల నుంచి తప్పుకునే అవకాశం ఉందని సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. శ్రీలంక హెడ్ కోచ్ సనత్ జయసూర్య, వరల్డ్ కప్ తర్వాత తాను పదవి నుండి తప్పుకుంటానని గతంలోనే ప్రకటించారు. అటువంటి పరిస్థితుల్లో ఈ మెగా టోర్నీ తరువాత టీమ్ మేనేజ్‌మెంట్‌లో భారీ మార్పులు తప్పవని చెప్పవచ్చు. న్యూజిలాండ్‌తో జరిగిన ఓటమి తర్వాత కెప్టెన్ దసున్ షనక తీవ్ర నిరాశకు లోనయ్యాడు. సొంతగడ్డపై తమ ప్రేక్షకుల ముందు ఈ తీరుగా టోర్నమెంట్ నుండి నిష్క్రమించడం అత్యంత అవమానకరమైన విషయమని అంగీకరించారు. జట్టు మంచి ఆరంభాన్ని అందుకున్నప్పటికీ, కీలక సమయాల్లో బౌలర్లు, బ్యాటర్లు ఒత్తిడికి లోనవడంతో ఓటములు తప్పలేదని పేర్కొన్నాడు. ఇకపై ఒకరు లేదా ఇద్దరు ఆటగాళ్లపై ఆధారపడటం మానుకోవాలని జట్టుకు సూచించారు. టీ20 వంటి వేగవంతమైన ఫార్మాట్‌లో పాజిటివ్ థింకింగ్, దూకుడు వైఖరి చాలా అవసరం, కానీ ఈ టోర్నమెంట్‌లో జట్టు కొన్నిసార్లు ఆ ఆటతీరును ప్రదర్శించలేకపోయిందని ఒప్పుకున్నాడు.

# రింకు తండ్రి ఖాన్‌చంద్ సింగ్ అనారోగ్యంతో మృతి



టీమ్ ఇండియా క్రికెటర్ రింకు సింగ్ కుటుంబంలో విషాదం నెలకొంది. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన తండ్రి ఖాన్‌చంద్ సింగ్ అనారోగ్యంతో మృతిచెందారు. స్టేజ్-4 కాలేయ క్యాన్సర్‌తో పోరాడుతూ, శుక్రవారం తెల్లవారుజామున నొయిడాలోని ఓ ఆస్పత్రిలో మరణించారు. తండ్రి అనారోగ్యం విషయం తెలిసిన వెంటనే హుటాహుటిన చికిత్స పొందుతున్న నోయిడాలోని ఆస్పత్రికి రింకూ వెళ్లారు. ఈ నేపథ్యంలోనే గురువారం రాత్రి జరిగిన జింబాబ్వే మ్యాచ్?కు రింకూ దూరమయ్యారు.ఫిబ్రవరి 26న చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో జింబాబ్వేతో జరిగిన 2026 టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లో రింకు ఆడలేదు. తండ్రి ఆరోగ్య పరిస్థితి బాగోలేదని కారణంగా జట్టు నుంచి బయటికి వెళ్లిన రింకు, తండ్రి మరణంతో మళ్లీ జట్టు నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. అతడి స్థానంలో సంజు శాంసన్?ను తీసుకున్నారు. దీంతో అతడు జింబాంబ్వేతో ఆడాల్సిన మ్యాచ్?లో స్థానం కోల్పోయాడు. అభిషేక్ శర్మతో కలిసి సంజు శాంసన్ను ఆ మ్యాచ్?లో ఓపెనింగ్ చేశాడు.రింకు తండ్రి తన కుటుంబాన్ని పోషించడానికి, తన పిల్లలకు మంచి జీవితం అందించడానికి చాలా కృషి చేశారు. గ్యాస్? డెలివరీ మ్యాన్?గా పనిచేస్తూ కుటుంబానికి కావాల్సినవన్నీ సమకూర్చేవారు. కుటుంబం ఆర్థిక పరిస్థితి ఎదుర్కొంటున్నప్పటికీ రింకుకు క్రికెటర్?పై ఉన్న ఆసక్తి గమనించి అతడి కలలు నెరవేర్చేందుకు మద్దతుగా నిలిచాడు. మరోవైపు రింకూ సింగ్ తండ్రి మరణంపై భారత మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ కూడా స్పందించారు. రింకు తన క్రికెట్ బాధ్యతలకు కట్టుబడి ఉన్నప్పటికీ, ఈ సమయంలో అతని కుటుంబానికి ఇది చాలా కష్టమైన సమయం అని తెలిపారు. రింకు తండ్రి మరణం వార్త విని ఆయన చాలా బాధపడ్డారని, తన ప్రార్థనలు ఎల్లప్పుడూ రింకు కుటుంబంతో ఉంటాయని పేర్కొన్నారు. ఇటీవల ఈ విషయంపై రింకు మాజీ కోచ్? మసూద్ అమిని స్పందిస్తూ ఖాన్చంద్ సింగ్ అడ్వాన్స్?డ్? స్టేజ్ లివర్ క్యాన్సర్?తో పోరాడుతున్నాడని, అనారోగ్యం చివరి దశలో ఉందని చెప్పారు. కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయన కాలేయ క్యాన్సర్?తో బాధపడుతున్నారు. గత మూడు, నాలుగు రోజులుగా ఆయన వెంటిలేటర్పై ఉన్నారు" అని అమిని అప్పట్లో చెప్పారు. కాగా, గతేడాది జూన్? 8న రింకు సింగ్ సమాజ్? వాది పార్టీ ప్రియ సరోజ్?తో నిశ్చితార్థం చేసుకున్నారు. అతి చిన్న వయసులోనే లోక్?సభకు ఎంపీగా ఎన్నికైన వారిలో పిరయా సరోజ్? ఒకరిగా నిలిచారు. అయితే వీరి వివాహం మూడు నెలల్లో జరగాల్సి ఉండగా కొన్ని కారణాల వల్ల వాయిదా పడుతూ వస్తుంది. అయితే తాజా సమాచారం ప్రకారం వీరి వివాహం 2026 జూన్?లో జరిగే అవకాశం ఉందని తెలిపారు. కానీ ఇదే సమయంలో రింకు తండ్రి అనారోగ్యంతో మరణించడంతో పెళ్లి మరింత వాయిదా పడే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ విషయం తెలుసుకున్న అభిమానులు రింకు కుటుంబానికి సానుభూతి తెలుపుతున్నారు. ఇలాంటి కఠిన పరిస్థితుల్లో రింకు దృఢంగా నిలవాలని కోరుకుంటున్నారు. పరిస్థితులు అన్నీ సర్దుమణిగిన త్వరగా జట్టు?తో కలిసి మరిన్ని మ్యాచ్?లు ఆడాల్సిందిగా సోషల్? మీడియాలో కామెంట్స్? ద్వారా తెలుపుతున్నారు. రింకు వరల్డ్‌కప్‌లో బ్యాటింగ్ విషయంలో మిశ్రమ ఫలితాలు అందుకున్నాడు. ఐదు ఇన్నింగ్స్‌లో మొత్తం 24 పరుగులు మాత్రమే చేశారు, అందులో రెండు సార్లు ఔట్ కాకుండా నిలిచాడు. ప్రస్తుతం గణంకాల ప్రకారం రింకు సింగ్? భారత టీ20 జట్టులో కీలక ఆటగాడుగా కొనసాగుతున్నారు. అంతర్జాతీయ టీ20 ఫార్మాట్?లో 45 మ్యాచ్?లు, 665 పరుగులు, 155.74 స్ట్రైక్ రేట్?ను సంపాదించాడు. ఐపీఎల్? ఫార్మాట్?లో 59 మ్యాచ్లు, 1099 పరుగులు, 145.18 స్ట్రైక్? రేట్? సంపాదించాడు.

# భారత్‌పై ఆస్ట్రేలియా విజయం




ఆస్ట్రేలియా మహిళల జట్టు భారత్?పై వరుసగా రెండో విజయం సాధించింది. మూడు వన్డేల సిరీస్?లో భాగంగా భారత్?తో ఓవల్ వేదికగా జరిగిన రెండో వన్డేలో ఆసీస్ 5 వికెట్ల తేడాతో నెగ్గింది. భారత్ నిర్దేశించిన 252 పరుగుల టార్గెట్?ను ఆస్ట్రేలియా 36.1 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. జార్జియా వోల్ (101 పరుగులు) సెంచరీతో అదరగొట్టగా, ఫోబి లిచీఫీల్డ్ (80 పరుగులు) రాణించింది. భారత్ బౌలర్లలో కాశ్వీ గౌతమ్, దీప్తి శర్మ చెరో 2, క్రాంతి గౌడ్ 1 వికెట్ దక్కించుకున్నారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లోల 9 వికెట్లకు 251 పరుగులు చేసింది. కెప్టెన్ హర్మన్?ప్రీత్ కౌర్ (51 పరుగులు), ఓపెనర్ ప్రతికా రావల్ (52 పరుగులు) హాఫ్ సెంచరీలతో రాణించారు. స్మృతి మంధాన (31 పరుగులు), కాశ్వీ గౌతమ్ (25 పరుగులు) ఫర్వాలేదనిపించారు. ఆసీస్ బౌలర్లలో అష్లీ గార్డ్?నర్, అనబెల్, అలన కింగ్ తలో 2, నికోల కేరీ, మేగన్ చెరో 1 వికెట్ దక్కించుకున్నారు. తాజా విజయంతో మూడు వన్డేల సిరీస్?ను ఆసీస్ ఇంకో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో దక్కించుకుంది. మంగళవారం జరిగిన తొలి వన్డేలోనూ భారత్ ఓడింది. ఇక ఇరుజట్ల మధ్య నామమాత్రమైన మూడో మ్యాచ్ మార్చి 01న ఓవల్ వేదికగానే జరగనుంది. ఆ తర్వాత మార్చి 06న ఏకైక టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది.

# మ్యాచ్‌లో మెరిసిన మిస్టరీ గర్ల్..




ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో భాగంగా భారత్, జింబాబ్వే మధ్య మ్యాచ్ జరుగుతుండగా.. ఓ అమ్మాయి టీవీ కెమెరాల్లో కనిపించింది. బాలీవుడ్ హీరోయిన్‌ను తలపించేలా ఆ అమ్మాయి ఉండటంతో కెమెరామెన్ పదే పదే ఆ యువతిని చూపించాడు. ఇంకేముందు క్షణాల్లో ఆ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. మ్యాచ్ పూర్తి కాక ముందే ఆ అమ్మాయి నెటిజన్ల క్రష్‌గా మారిపోయింది.ఆమె అందానికి ఫిదా అయిన నెటిజన్లు.. ఆ ఫొటోలను నెట్టింట తెగ షేర్ చేస్తున్నారు. పిచ్చెక్కిచ్చే అందమని, ఆమె ముందు బాలీవుడ్ హీరోయిన్ కూడా పనికిరాదని, అందమే అసూయపడేలా ఉందని కవిత్వం చెబుతున్నారు. ఆమె ఎవరో తెలియజేయాలని, ఇన్‌స్టా ఐడీ ఉంటే చెప్పండని ఎక్స్ చాట్‌బాట్ గ్రోక్‌ను గోకుతున్నారు. మరికొందరు మాత్రం కెమెరామెన్‌ను ప్రశంసిస్తున్నారు. ప్రేక్షకులను ఏ మాత్రం నిరుత్సాహపరచరని, ప్రతీ మ్యాచ్‌లో అందాలను చూపిస్తారని కామెంట్ చేస్తున్నారు. నవ్వుతూ ఉన్న ఆమె ఎక్స్‌ప్రెషన్స్ నెటిజన్ల మనసులను దోచేస్తోంది. ఎట్టకేలకు నెటిజన్లు ఈ మిస్టరీ వివరాలను రాబట్టారు.ఆమె పేరు నైనా భాన్. ఆమె క్రికెట్ అభిమాని మాత్రమే కాదు. నటి, ఫిల్మ్ మేకర్, పాడ్‌కాస్టర్. అమెజాన్ ప్రైమ్ వీడియో సిరీస్ 'మేడ్ ఇన్ హెవెన్' లో 'దిల్‌షాద్' పాత్రతో నైనా గుర్తింపు పొందింది. అయితే, నెట్‌ఫ్లిక్స్ సిరీస్ 'క్లాస్' (స్పానిష్ సిరీస్ 'ఎలైట్' భారతీయ అనుకరణ) లో ఆమె పోషించిన 'కోయల్ కల్రా' పాత్ర ఆమె కెరీర్‌లోనే ఒక మైలురాయిగా నిలిచింది. ఈ నటనకు ఆమె విమర్శకుల ప్రశంసలతో పాటు అవార్డులను కూడా అందుకుంది.నటనతో పాటు పాడ్‌కాస్టర్‌గా.. లైఫ్ స్టైల్ కంటెంట్ క్రియేటర్‌గా, సింగర్‌గా కూడా రాణిస్తోంది. ఇ ఈ మ్యాచ్‌లో భారత్ 72 పరుగుల భారీ తేడాతో విజయం సాధించిన సంగతి తెలిసిందే. ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 256 పరుగుల భారీ స్కోర్ చేసింది. జింబాబ్వే బౌలర్లలో రిచర్డ్ నగర్వా, బ్రెస్సింగ్ ముజుర్బాని, మపోసా, సికందర్ రజా తలో వికెట్ తీసారు. అనంతరం జింబాబ్వే 20 ఓవర్లలో 6 వికెట్లకు 184 పరుగులు చేసి ఓటమిపాలైంది. బ్రియాన్ బెన్నెట్(59 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్సర్లతో 92 నాటౌట్)తన జోరు కొనసాగించగా.. కెప్టెన్ సికందర్ రజా(21 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 31) దూకుడుగా ఆడాడు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్(3/22) మూడే వికెట్లు తీయగా.. వరుణ్ చక్రవర్తీ, అక్షర్ పటేల్, శివమ్ దూబే చెరో వికెట్ తీసారు.

# అభిషేక్?పై యువరాజ్ సింగ్ ప్రశంసలు




టీమ్‌ఇండియా యంగ్ బ్యాటర్ అభిషేక్ శర్మ ఎట్టకేలకు ఫామ్?లోకి వచ్చాడు. ఈ టోర్నమెంట్?లో వరుసగా నాలుగు ఇన్నింగ్స్?ల్లో ఘోరంగా విఫలమైన ఈ యువ ఓపెనర్ తాజాగా జింబాబ్వేతో మ్యాచ్?లో అర్ధ శతకంతో రాణించాడు. 30 బంతుల్లో 55 పరుగులు చేసి, తన ఫామ్?పై మేనేజ్?మెంట్?కు ఉన్న అనుమానాలన్నింటినీ పటాపంచలు చేశాడు. ఈ క్రమంలోనే అతడి ఇన్నింగ్స్?పై మాజీ క్రికెటర్, తన మెంటార్? యువరాజ్ సింగ్ మోటివేషనల్ మెసేజ్ పంపించాడు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్?ఫామ్ ఇన్?స్టాగ్రామ్?లో స్టోరీ షేర్ చేశాడు. అభిషేక్ ఇన్నింగ్స్?పై ప్రశంసలు కురిపిస్తూ మెసేజ్ రాసుకొచ్చాడు. 'అర్థంలేని చర్చలు జరుగుతున్నప్పుడు బ్యాటింగ్ తోనే మాట్లాడావు. అభిషేక్ సార్ ఇది మంచి ప్రదర్శన. ఇలాగే ముందుకు సాగిపో' అని ఇన్?స్టా స్టోరీ రాసుకొచ్చాడు. అయితే ఈ టోర్నీలో అభిషేక్ వరుసగా ఫెయిల్ అవ్వడంతో అతడిపై తీవ్రంగా విమర్శలు వచ్చాయి. అందుకే అతడికి మద్దతుగా యువీ ఈ మెసేజ్ షేర్ చేశాడని ఫ్యాన్స్ అనుకుంటున్నారు. అలాగే ఈ మ్యాచ్?లో ఆకట్టుకున్న హార్దిక్ పాండ్య, అర్షదీప్ సింగ్?పై కూడా యువీ ప్రశంసలు కురిపించాడు. 'అద్భుతమైన పవర్ హిట్టింగ్. ఇన్నింగ్స్?ను అద్భుతంగా ముగించావు' అని హార్దిక్?ను ప్రశంసించగా, 'స్పీడ్?స్టర్ అర్షదీప్ ట్రిపుల్ ధమాకా. సరైన సమయంలో వికెట్లు తీసి ప్రత్యర్థులను ఒత్తిడిలోకి నెట్టావు' అని యువీ పోస్టు చేశాడు. ఇటీవల అభిషేక్ విఫలం అవ్వడం వల్ల అతడు తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నాడు. ఈ క్రమంలోనే పాకిస్థాన్ మాజీ క్రికెటర్ మహ్మద్ ఆమిర్ కూడా అభిషేక్?పై తీవ్ర విమర్శలు గుప్పించాడు. 'అభిషేక్?కు డిఫెన్సివ్ క్రికెట్ ఆడడం రాదు. స్కిల్స్? లేవు, అతడు ఓ స్లోగర్ మాత్రమే' అని వ్యాఖ్యానించాడు. అయితే ఆమిర్ వ్యాఖ్యలకు తాజాగా టీమ్‌ఇండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కౌంటర్ ఇచ్చాడు. తన యూట్యూబ్ ఛానెల్?లో దీనిపై మాట్లాడాడు. 'అభిషేక్?పై మహ్మద్ ఆమిర్ చేసిన కామెంట్స్? తాలూకు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్?గా మారాయి. అయితే 'ఏ విధంగా అభిషేక్ మీకు స్లాగర్?గా కనిపిస్తున్నాడు?'. అతని ఆటతీరు గురించి మాట్లాడొచ్చు. కానీ, అలాంటి వ్యాఖ్యలు చేయడం సబబు కాదు. రీసెంట్?గా జింబాబ్వేతో మ్యాచ్?లో అతడి బ్యాటింగ్ సూపర్' 'తన మెంటార్ యువరాజ్ సింగ్ అని అందరికీ తెలుసు. కానీ యువరాజ్ కంటే అభిషేక్?కే పవర్ ఎక్కువ. తాను బాదిన బంతి ఎంతో దూరం వెళ్తుంది. అయితే, అతడికి స్కిల్స్ లేవని కొందరు అనుకుంటారు. కానీ అభిషేక్ జింబాబ్వేపై తాజా మ్యాచ్?లో అతడు అద్భుతమైన నైపుణ్యం దర్శించాడు' అని అశ్విన్ అభిషేక్?పై ప్రశంసలు కురిపించాడు. అయితే తన వ్యాఖ్యలు కాంట్రవర్సీ అవ్వడంతో ఆమిర్ ఇప్పటికే దీనిపై సారీ చెప్పాడు. కాగా, ఈ మ్యాచ్?లో టీమ్‌ఇండియా బ్యాటర్లు హార్దిక్ పాండ్య, ఇషాన్ కిషన్ అరుదైన ఘనత సాధించారు. ఈ ఇద్దరూ యువరాజ్ సింగ్ రికార్డ్?ను సమం చేశారు. సింగిల్ టీ20 వరల్డ్?కప్? ఎడిషన్?లో అత్యధిక సిక్స్?లు బాదిన బ్యాటర్లుగా యువీ రికార్డ్?ను హార్దిక్, ఇషాన్ సమం చేశారు. 2007 ఎడిషన్?లో యువీ 12 సిక్స్?లు బాదగా, ప్రస్తుత టోర్నీలో హార్దిక్, ఇషాన్ ఇప్పటికే చెరో 12 సిక్స్?లు బాదేశారు. ఇంకో సిక్స్? బాదితే యువీ రికార్డ్ బ్రేక్ అవుతుంది. అయితే పొట్టి కప్పులో అత్యధిక సిక్స్?లు బాదిన భారత్ బ్యాటర్?గా రోహిత్ శర్మ టాప్?లో ఉన్నాడు.



# ఊరమాస్ లుక్

నారీ నారీ నడుమ మురారి' విజయంతో జోరుమీదున్న టాలీవుడ్ హీరో శర్వానంద్, తన తదుపరి చిత్రం 'భోగి' కోసం పూర్తి స్థాయిలో మాస్ అవతారమెత్తారు. సంపత్ నంది దర్శకత్వంలో 1960ల నాటి తెలంగాణ–మహారాష్ట్ర సరిహద్దు నేపథ్యంలో సాగే ఈ పీరియడ్ యాక్షన్ డ్రామాలో పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. తాజాగా ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. శర్వా తన కెరీర్‌లో ఎన్నడూ లేని విధంగా మాస్ లుక్ లో సర్ప్రైజ్ చేశారు. ఫస్ట్ లుక్ తో పాటుగా విడుదల తేదీని కూడా చిత్ర బృందం అధికారికంగా వెల్లడించింది.

'భోగి' ఫస్ట్ లుక్‌తో శర్వానంద్ అందర్నీ ఆశ్చర్యపరిచారు. గతంలో ఎన్నడూ చూడని విధంగా రగ్డ్ గెటప్ లో డిఫరెంట్ లుక్‌లో కనిపించారు. ఇప్పటివరకూ ఎక్కువగా పక్కింటి అబ్బాయి తరహా రోల్స్ తో ఆకట్టుకున్న శర్వా.. ఇప్పుడు కంప్లీట్ గా మేకోవర్ అయ్యారు. ఎవరూ ఊహించని రీతిలో కోర మీసాలతో వీర ఊరమాస్ లుక్ లోకి మారిపోయారు. అతడు గంగ అనే పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఈ పోస్టర్ ఆసక్తికరంగా ఉండటమే కాదు, సినిమాపై అభిమానుల్లో అంచనాలను రెట్టింపు చేస్తోంది.

శర్వానంద్ కి ఫ్యామిలీ హీరో, లవర్ బాయ్ ఇమేజ్ ఉంది. అప్పట్లో మాస్ ఇమేజ్ కోసం ట్రై చేసినా ఆ సినిమాలు పెద్దగా వర్కౌట్ కాలేదు. చాలాకాలం తర్వాత మళ్లీ ఇప్పుడు 'భోగి' చిత్రంతో మాస్ బాట పడుతున్నారు. ఇంటెన్స్ ఫస్ట్ లుక్, మెడలో తాయిత్తు, చేతిలో కత్తి పట్టుకోవడాన్ని చూస్తుంటే.. ఈసారి మాస్ అండ్ ఇంటెన్స్ యాక్షన్ డ్రామాతో రాబోతున్నట్లు అర్థమవుతోంది. సంపత్ నంది కూడా చాలా గ్యాప్ తర్వాత తనకు అచ్చొచ్చిన జోనర్‌లోనే ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది.

# నందిపాటి కామెంట్స్



శివాజీ, లయ జంటగా నటిస్తున్న 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' సినిమా ప్రమోషన్లలో నిర్మాత వంశీ నందిపాటి కీలక వ్యాఖ్యలు చేశారు. లయకు గతంలో అనేక నంది అవార్డులు వచ్చిన విషయాన్ని ప్రస్తావిస్తూ.. ఆమె నందుల్ని పందుల్లా పెంచిందని చెప్పుకునేవాళ్లని వ్యాఖ్యానించారు. ఒక గౌరవప్రదమైన రాష్ట్ర స్థాయి అవార్డును పందులతో పోల్చడం పట్ల సినీ అభిమానులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. లయను ప్రశంసించే క్రమంలో నంది పురస్కారాలను అగౌరవపరిచారని సోషల్ మీడియాలో విమర్శలు వస్తున్నాయి.

'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' సినిమాని వంశీ నందిపాటి, బన్నీ వాస్ కలిసి తమ డిస్ట్రిబ్యూషన్ ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. మంగళవారం రాత్రి నిర్వహించిన ఈవెంట్‌లో వంశీ మాట్లాడుతూ.. "ఇంట్లో మా ఆవిడతో కంటే మీడియాతోనే ఎక్కువగా ఉంటున్నాను. ప్రతీ రోజు ఏదొక ఈవెంట్‌తో బ్యాక్ టూ బ్యాక్ కలుస్తున్నాను. మీరు కూడా ఫ్యామిలీలో భాగం కాబట్టి, అందుకు హ్యాపీగా ఫీల్ అవుతున్నాను. 'మిస్సమ్మ', 'అదిరిందయ్యా చంద్రం', 'టాటా బిర్లా మధ్యలో లైలా' సినిమాలతో మనందరినీ అలరించిన హిట్ పెయిర్ శివాజీ–లయ ఇప్పుడు ఈ చిత్రంతో మరోసారి మన ముందుకు రాబోతున్నారు" అని చెప్పారు.

"శివాజీ, లయ.. ఇద్దరినీ చుస్తుంటే నాకు కుళ్లుగా ఉంది. ఎందుకంటే ఆ సినిమాలు వచ్చినప్పుడు నేను పిల్లోడిని. కానీ ఇప్పుడు నాకు మీసాలు గడ్డాలు నెరిసిపోయాయి. వాళ్లు మాత్రం అలానే ఉన్నారు. లయ గారు నా ఫేవరెట్ హీరోయిన్. ఇది ఆమెకు కంబ్యాక్. నా అభిమాన నటి సినిమాతో అసోసియేట్ అయినందుకు నాకు చాలా హ్యాపీగా ఉంది. ఇప్పుడు నో కటౌట్స్. మేడం కోసం ప్రాణాలు కూడా ఇచ్చేస్తా. 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' ఒక మంచి ఫ్యామిలీ థ్రిల్లర్ ఎంటర్టైనర్. ఈటీవీ విన్ సినిమా అంటే ఒక ట్రేడ్ మార్క్ ఉంటుంది. ఇది కూడా అలాంటి సినిమానే. ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నందుకు హ్యాపీగా ఉంది"

# రాజమౌళి సినిమాలో..

శ్రీ విష్ణు, నయన్ సారిక జంటగా 'విష్ణు విన్యాసం'తో అలరించబోతున్నారు. యదునాథ్ మారుతీ రావు దర్శకత్వంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ నాయుడు జి నిర్మించారు. ఈనెల 27న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా హీరోయిన్ నయన్ సారిక మీడియాతో ముచ్చటించారు.

ఇందులో నా పాత్ర చాలా డిఫరెంట్ ఉంటుంది. నా క్యారెక్టర్‌కి చాలా షేడ్స్ ఉంటాయి. కొంచెం ఫీమేల్ డామి నేటింగ్‌గా ఉంటుంది. ఫస్ట్ ఆఫ్‌లో అబ్బాయిలకి కాస్త చిరాకు కలిగిస్తుంది. కానీ దానికి కారణం ఏమిటో సెకండ్ హాఫ్‌లో రివీల్ అయిన తర్వాత ఆ క్యారెక్టర్‌ని అందరూ అర్థం చేసుకొని, ఇష్టపడతారు. టీజర్‌లో నా క్యారెక్టర్ కాస్త బోల్డ్‌గా కనిపించింది. టీజర్‌లో చూసిన కొన్ని సీన్స్ క్యారెక్టర్ కోసం, కథ కోసం చాలా ఇంపార్టెంట్. ఇందులో మనీషా అనే క్యారెక్టర్‌లో కనిపిస్తాను. తను జీవితంలో చాలా బాధలు ఎదుర్కొన్న అమ్మాయి. ఒక పాయింట్ వచ్చిన తర్వాత జీవితాన్ని హాయిగా బతకాలనుకునే అమ్మాయి. నేను కాలేజీలో ఫ్యాకల్టీగా కనిపిస్తాను. విష్ణు క్యారెక్టర్ కూడా అదే. ఇద్దరు లెక్చరర్స్ మధ్య జరిగే ప్రేమ కథ. స్టూడెంట్స్, యూత్ చాలా బాగా కనెక్ట్ అవుతారు. 'గంగం గణేశా, ఆరు, క' లాంటి వరుస విజయాలు రావడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఈ సినిమా కూడా నాకు మరింత మంచి పేరు తీసుకొస్తుంది. శ్రీ విష్ణుతో పనిచేయడం వెరీ ఫన్ జర్నీ. డైరెక్టర్ మారుతి చాలా టాలెంటెడ్. నిర్మాతలు చాలా ప్యాషన్‌తో ఈ సినిమా చేశారు. ప్రతి విషయంలో సపోర్ట్ చేశారు. రధన్ అద్భుతమైన పాటలు ఇచ్చారు. అలాగే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కూడా చాలా బాగుంటుంది. నాకు రాజమౌళి సినిమాలో పనిచేయాలని ఉంది. అదే నా డ్రీమ్ ప్రాజెక్ట్. ప్రస్తుతం 'రాకాస' సినిమా చేస్తున్నాను. అది ఫాంటసీ కామెడీ. అలాగే 'గోల్డెన్ స్టార్ గణేష్'తో ఒక కన్నడ సినిమా చేస్తున్నాను. నేను ఏ పాత్ర చేసినా అది కచ్చితంగా భిన్నంగా ఉండాలని ఆశిస్తాను.



# ప్రధాని శుభాకాంక్షలు



విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నల వివాహం మరో రోజులో (గురువారం) ఉదయ్‌పూర్‌లో జరుగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇప్పటికే నూతన వధూవరులు, సమీప బంధువులు ఇప్పటికే కల్యాణ వేదికకు చేరుకోగా సినీ, రాజకీయ సెలబ్రిటీలు ఒక్కొక్కరే అక్కడకు చేరుకుంటున్నారు. హల్దీ, సంగీత్ వంటి వరుస సెలబ్రేషన్స్‌తో ఫుల్ బిజీగా ఉన్నారు. అయితే.. విజయ్, రష్మిక వివాహం సందర్భంగా ప్రధాని మోదీ ఈ జంటకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలుపుతూ ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ లేఖలో.. శ్రీమతి మాధవి గారు, గోవర్ధన్ రావు దేవరకొండ గారు మీరు పంపిన వివాహ ఆహ్వానం అందిందని అంటూ, దేవరకొండ, మందన్న కుటుంబాలకు అభినందనలు తెలిపారు. ఇన్నాళ్లు తెరపై అలరించారని, ఇకపై విజయ్, రష్మిక జీవితాల్లో ఒక కొత్త అధ్యాయం ఆరంభం అవుతున్నదని, వారు కలకాలం కలసి ఉండాలని, పరస్పర ప్రేమ, ఆలోచనతో బాధ్యతలను పంచుకుని, ఒకరినొకరు అర్థం చేసుకుని, బలాలను తెలుసుకుని, భాగస్వాములుగా జీవన ప్రయాణం కొనసాగించాలని ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు. ఈ సందర్భంగా వధూవరులకు, కుటుంబ సభ్యులకు నా ఆశీర్వాదాలు, శుభాకాంక్షలు అంటూ వ్రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ వార్త సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.

# మరిచిపోతున్న ఆడియన్స్



స్టార్ హీరోలు సినిమాకి .. సినిమాకి మధ్య గ్యాప్ ఎక్కువ తీసుకున్నప్పటికీ ఆ సినిమా కోసం అభిమానులు వెయిట్ చేస్తూ ఉంటారు. స్టార్ డమ్ ఉన్నప్పటికీ, హీరోయిన్స్ విషయంలో మాత్రం ఈ సూత్రం వర్తించదు. ఎంత క్రేజ్ ఉన్నప్పటికీ, హీరోయిన్స్ వరుస సినిమాలు చేయకపోతే మాత్రం వాళ్లను మరిచిపోయే అవకాశాలు పుష్కలంగా ఉంటాయి. కొత్త హీరోయిన్స్ కి తమ అభిమానాన్ని కేటాయిస్తుంటారు.

ఆడియన్స్ అలా మరిచిపోకుండా ఉండటం కోసం ఏదో ఒక సినిమా చేస్తూ కెరియంను నెట్టుకొచ్చే హీరోయిన్స్ చాలామందే ఉన్నారు. అయితే శ్రుతి హాసన్ మాత్రం కెరియర్‌ను లైట్ తీసుకుని చాలా కాలమైనట్టుగా అనిపిస్తుంది. ఎందుకంటే ఒకదాని తరువాత ఒకటిగా ప్రాజెక్టులు లైన్లో పెట్టినట్టుగా మనకి కనిపించదు. తనకి తోచిన సినిమాలు చేసుకుంటూ వెళుతోందంతే. ప్రస్తుతం ఆమె చేతిలో 'సలార్' సీక్వెల్ తో పాటు, దుల్కర్ జోడిగా 'ఆకాశంలో ఒక తార' .. విజయ్ సేతుపతి సరసన 'ట్రైన్' కనిపిస్తున్నాయంతే.

నిజానికి ఆమె ఈ ప్రాజెక్టులు చేస్తుండబట్టి చాలా కాలమే అవుతోంది. 'వీరసింహారెడ్డి' .. 'వాల్తేర్ వీరయ్య' .. 'సలార్' సినిమాలు అనుకోకుండా ఒకే ఏడాదిలో పడ్డాయి. 2023 తరువాత ఆమె చేసిన సినిమా 'కూలీ' మాత్రమే. 2025లో వచ్చిన ఈ సినిమాలో ఆమె రజనీ కూతురు పాత్రలో నటించింది. ఈ ఒక్క సినిమా పడకపోతే, శ్రుతి హాసన్‌ను మరిచిపోయేవారే అనుకునేవారు లేకపోలేదు. ఇక ఈ ఏడాదిలో ఆమె సినిమాలలో ఏమేం పలకరిస్తాయో .. ఆమె క్రేజ్‌ను ఎంతవరకూ పట్టి ఉంచుతాయనేది చూడాలి.

# జడలురో.. హడలురో!



నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న పీరియడ్ యాక్షన్ అడ్వెంచర్ మూవీ 'ది ప్యారడైజ్'. ఇందులో కయాడు లోహర్ హీరోయిన్ గా నటిస్తుండగా.. మంచు మోహన్ బాబు విలన్ పాత్ర పోషిస్తున్నారు. రాఘవ్ జుయల్, సంపూర్ణేష్ బాబు కీలక పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ మూవీ ప్రమోషనల్ కంటెంట్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. మంగళవారం (ఫిబ్రవరి 24) నాని పుట్టిన రోజు సందర్భంగా 'ఆయా షేర్' అనే ఫస్ట్ సింగిల్ లాంచ్ చేశారు.

ఈ నేపథ్యంలో ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన పోస్టర్లు, గ్లింప్స్ పెద్ద రచ్చే చేశాయి. ఈ క్రమంలో తాజాగా మంగళవారం నాని జన్మదినం కావడంతో ది ప్యారడైజ్ సినిమా నుంచి షేర్ రాకను సూచిస్తూ ఆయా షేర్ అంటూ సాగే హుషారైన పాటను విడుదల చేశారు. కాసర్ల శ్యామ్ ఈ గీతానికి సాహిత్యం అందించగా అనిరుధ్ రవిచందర్ సంగీతంలో తెలంగాణ జానపద గాయకులు అద్దుల జంగి రెడ్డి, అర్జున్ చాండీ, ఆకునూరి దేవయ్య ఆలపించారు.

జడలతో కూడిన హెయిర్ స్టైల్, గడ్డంతో నాని రగ్గడ్ లుక్ ఆకట్టుకున్నాయి. ఇక ఈ పాటను స్లమ్‌లో అనేక మంది జనాల మధ్య హీరోను ఎలివేట్ చేస్తూ సాగగా పాట మధ్యలో నాని స్టెప్పులతో అదరగొట్టాడు. పాట కూడా కొత్తగా ఉండి నాని అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది.

కాగా పాట రిలీజ్ అయిన నిమిషాల్లోనే 10 మిలయన్స్‌కు పైగా వ్యూస్ దక్కించుకుని కొత్త రికార్డులు సృష్టిస్తోంది. కాగా పాటలో నాని అసాంతం రెండు జడలతోనే కనిపించడంతో మనం నానినే చూస్తున్నామా లేక మరెవరోనా అనే ఫన్నీ కామెంట్లు నెటిజన్ల నుంచి వస్తున్నాయి. ఇంకెందుకు ఆలస్యం మీరూ ఈ పాటపై ఓ లుక్ వేయండి.

# పట్టించుకోని అదృష్టం!



ఎవరు ఏ రంగాన్ని ఎంచుకున్నప్పటికీ, అందులో రాణించాలంటే ప్రతిభ ఉండాలి. టాలెంట్ ఒక్కటి ఉంటే సరిపోతుందా అంటే, కొంచెం అదృష్టం కూడా ఉండాలనుకోండి అనే సమాధానం వస్తుంది. అదృష్టం అనే విషయంలో ఎవరి అభిప్రాయాలు వాళ్లకి ఉంటాయి. కాకపోతే అదృష్టం అనే దాని గురించి అప్పుడప్పుడు నమ్మవలసి వస్తుంటుంది. అందుకు కారణాలు .. కళ్లముందు కనిపించేవే అని చెప్పాల్సి ఉంటుంది. ఆశించినస్థాయిలో గుర్తింపు రానప్పుడు .. విజయాలు అందనప్పుడు .. అదృష్టం లేదని చెప్పుకుంటూ ఉంటారు. అలాంటి అదృష్టాన్ని వెతికి పట్టుకునే పనిలో ఉంటారు.

ప్రస్తుతం భాగ్యశ్రీ బోర్సే అదే పనిలో ఉందని అంటున్నారు. ఇప్పుడున్న కథానాయికలలో గ్లామరస్ బ్యూటీ ఎవరంటే కుర్రకారు ఠకీమని చెప్పే మాట భాగ్యశ్రీ బోర్సే. తుమ్మెదల్లాంటి కళ్లతో మనసులు దోచే ఈ సుందరికీ ఇంతవరకూ హిట్టు పడలేదు. ఆమె అభిమానులు బెంగపెట్టుకోవడంలోని అసలు కారణం ఇదే. ఈ నేపథ్యంలో ఆమె అఖిల్ సరసన నాయికగా 'లెనిన్' సినిమా చేస్తోంది. మురళీ కిశోర్ అబ్బూరి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను, అన్నపూర్ణ – సితార సంయుక్తంగా నిర్మిస్తున్నారు. 'మే'లో ఈ సినిమాను విడుదల చేసే ఆలోచనలో ఉన్నారు. తమన్ సంగీతాన్ని సమకూర్చిన ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. భాగ్యశ్రీ గ్లామర్ ఈ సినిమాకి ప్రత్యేకమైన ఆకర్షణగా నిలుస్తుందని అంటున్నారు. ఈ సినిమాతోనైనా ఆమెకి అదృష్టం కలిసొస్తుందేమో చూడాలి మరి.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.